ఈరోజు
# తెలంగాణ
ప్రజల ఆయుధం..



విలేకరులు కావలెను

ఈరోజు తెలంగాణ పేపర్లో పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669



పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక : 139 ఆదివారం 08-6-2025


# నేడే విస్తరణ?

హైదరాబాద్ : మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ రావడంతో ప్రమాణ స్వీకార కార్యక్ర మం జరగనున్నట్లు అధికార పార్టీ వర్గాల్లో ఒక్కసారిగా గుప్పుమంది. మంత్రివర్గంలో తమ వర్గం నుంచి కూడా అవకాశం కల్పించాలని శనివారం సాయంత్రం ఆరుగురు మాదిగ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు హడావుడిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి తమకు అవకాశం ఇ వ్వాలని కోరడంతో ఈ ప్రచారానికి బలం చేకూరినట్లయింది. అయితే గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. విస్తరణపై రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. గవర్నర్ నుంచి ఇంకా ఎలాంటి సమాచారం రాకపోవడంతో ఆయన స్పందన కోసం ప్రభుత్వం వేచి చూస్తున్నట్లు అధికార వ ర్గాల సమాచారం. ఇలా ఉండగా ఆదివారం ఉదయం గ వర్నర్ హైదరాబాద్‌కు చేరుకోనున్నట్లు రాజ్‌భవన్ వ ర్గాలు వెల్లడించాయి.

- మాదిగ, మాల, బిసి సామాజిక వర్గాలకు బెర్తులు దాదాపు ఖరారు
- వాకిటి శ్రీహరి,వివేక్ వెంకటస్వామిలతోపాటు కవ్వంపల్లి సత్యనారాయణ లేదా అడ్లూరి లక్ష్మణ్‌లలోఒకరికి ఛాన్స్
- సుదర్శన్‌రెడ్డి కోసం జోరుగా లాబీయింగ్
- గడ్డం ప్రసాద్‌ను కేబినెట్‌లోకి తీసుకుంటే వివేక్‌కు స్పీకర్ పదవి?
- ఆశావహుల్లో ఒకరికి డిప్యూటీ స్పీకర్ పదవిదక్కే అవకాశం
- రాజ్‌భవన్‌కు సమాచారం
- ఢిల్లీ పర్యటనలో ఉన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- నేడు హైదరాబాద్ రాక విస్తరణలో తమకు అవకాశం ఇవ్వాలని
- ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసిన మాదిగ సామాజికవర్గ ఎంఎల్ఏలు



శనివారం రాత్రికి కానీ, ఆదివారం ఉదయం కానీ గవర్నర్ నుంచి అపాయింట్‌మెంట్ లభించిన వెంటనే ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారవుతుందని అధికార పార్టీకి చెందిన కీలక నేత ఒకరు అ భిప్రాయపడ్డారు. మంత్రివర్గ విస్తరణలో ఈసారి ము గ్గురు లేదా నలుగురికి అవకాశం కల్పించేందుకు అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇ చ్చినట్లు అధికార పార్టీ వర్గాల స మాచారం. ప్రస్తుతం మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఉం డగా మూడు, లేక నా లుగు పదవులు భర్తీ చేసి రెండింటిని పెండింగ్‌లో పెట్టాల్సిందిగా అధిష్టానం సూచించిన ట్లు సమాచారం. ఈ మే రకు ముగ్గురికి అవకాశం కల్పిం చే పక్షంలో బీసీ, మా దిగ, మాల సామాజిక వర్గాల నుంచి ఒక్కొక్కరి చొప్పున అవకాశం దక్కనుంది. వీరిలో బీసీ సామాజిక మిగిలా 2లో



# ఐదేళ్లలో ఎత్తిపోసింది 162 టిఎంసిలే

- అందులో 63 టిఎంసిలు మళ్లీ సముద్రంలోకి వదిలిపెట్టారు
- మిగతా 99 టిఎంసిలతో 22 లక్షల ఎకరాలకు నీళ్లు ఎలా ఇచ్చారో హరీశ్‌రావు చెప్పాలి
- బిఆర్ఎస్ కమీషన్ల కక్కుర్తి వల్లేకాళేశ్వరానికి తీరని నష్టం
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధ్వజం

హైదరాబాద్ : నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలు, కమిషన్ల కక్కుర్తితో తెలంగాణకు శాశ్వత నష్టం జరిగిందని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే టి.హరీష్‌రావు అవాస్తవిక ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ తీవ్రస్థాయిలో స్పందించారు. ప్రధానంగా కాళేశ్వరం ప్రాజెక్టపై బిఆర్ఎస్ ప్రచారానికి అంశాలవారీగా కౌంటర్ ఇచ్చారు.ఐదేళ్ళలో మేడిగడ్డలో ఎత్తిపోసిన నీళ్ళు 162 టిఎంసీలేనని మంత్రి ఉత్తమ్ తెలిపారు. కాళేశ్వరం ప్రా జెక్టుకు మేడిగడ్డ గుండెకాయ అని చెప్పింది మీరేనని, ఆ బ్యారేజి నుంచి ఎత్తిపోసిన నీరే కాళేశ్వరం నీటిగా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. 2019లో మిగతా 2లో

# మూడు రోజుల్లో ఏడుగురు హతం



- మృతుల్లో ఇద్దరు మహిళలు భారీగాఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం
- అగ్రనేతలనుకోల్పోతున్న మావోయిస్టులు
- బీజాపూర్‌లోని నేషనల్ పార్కునుజల్లెడ పడుతున్న భద్రతా దళాలు
- పాము కాటు, తేనెటీగల దాడితోపలువురు జవాన్లకు అస్వస్థత

చర్ల : చత్తీస్‌గఢ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ ప్రాంతంలో జరుగుతున్న నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌లో భద్రత బ లగాలు విజయాన్ని సాధించాయి. తాజాగా ఐ దుగురు మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. గత మూడు రోజులుగా నిరంతరం జ రుగుతున్న ఆపరేషన్‌లో ఇప్పటివరకు ఏడుగురు నక్సలైట్లను బలగాలు మట్టుబెట్టాయి. వారిలో ఇద్దరు టాప్ కమాండర్లు ఉన్నారు. గత మిగితా 2లో

# కాంగ్రెస్ పాలనలో అన్నీనిందలు, దండాలు, చందాలే

- బిఆర్ఎస్ మీద నిందలు, బిల్డర్లు కాంట్రాక్టర్లతో దండాలు, రాహుల్ గాంధీకి చందాలు..
- ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పని కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బిజెపి నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బిజెపి నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీష్‌రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కెటిఆర్ సహా మాజీ మంత్రులు, ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు, పార్టీ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, కాళేశ్వరంపై ప్రజలకు వాస్తవాలు తెలియాలన్న తన విజ్ఞప్తి మేరకు హరీష్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తున్నారని తెలిపారు. తాము నీళ్ళు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ఉద్యమం చేశారని చేస్తే రాష్ట్రంలో మిగతా 2లో

# ఆరు గ్యారెంటీలతో ప్రజలను.. ఆశపెట్టి ఉద్యోగులను ప్రభుత్వం మోసం చేసింది



ఆరు గ్యారెంటీలతో ప్రజలను, ఆశపెట్టి ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నాయకులు శనివారం నిజామాబాద్ క్యాంపు కార్యాలయంలో ఆమెతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చిందన్నారు. ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు ఇవ్వడంతో పాటు డి.ఎలు మిగితా 2లో

# కాళేశ్వరంపై సిబిఐ దర్యాప్తు జరగాలి:మంత్రి కిషన్ రెడ్డి



- కమిషన్ ముందు ఈటల తెలిసిందే చెప్పారు
- ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగితే తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచింది
- బీజేపీ సోషల్ మీడియా అసలైన వార్ చేస్తోంది : మీడియా చిట్ చాట్‌లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ : వివాదాస్పద కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై సిబిఐ దర్యాప్తు జరగాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మేడిగడ్డ ప్రాజెక్ట్‌కు పగుళ్లు వచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు. మరి అటువంటప్పుడు నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డిఎస్‌ఏ) ఇచ్చిన రిపోర్ట్ తప్పు ఎలా అవుతుందని కిషన్‌రెడ్డి ప్రశ్నలు సంధించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఆయన మిగితా 2లో

# కుంగితే కూలినట్లా?

- కాళేశ్వరం వల్లనే యాసంగిలో పంటలు పండాయి దానివల్లే రాష్ట్రంలోసాగు విస్తీర్ణం - 2.20కోట్ల ఎకరాలకు చేరింది - కాళేశ్వరంపై బిఆర్ఎస్ నేత హరీశ్‌రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

2లో





# కాళేశ్వరానికి, సబ్ కమిటీకి సంబంధమే లేదు

- ప్రాజెక్టును కేబినెట్ ఆమోదించలేదు
- పెండింగ్ ప్రాజెక్టులపైనే అప్పటిప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసింది అనవసరంగానన్ను వివాదాల్లోకి లాగుతున్నారు - కమిషన్‌కు సుమోటోగా వాస్తవాలువివరిస్తా : మంత్రి తుమ్మల

ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..
ఆదివారం 08 జూన్ 2025

# నేడే విస్తరణ?

వర్గం నుంచి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాల సామాజిక వర్గం నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, మాదిగ సామాజిక వర్గం నుంచి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ లేక ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ పేర్లు దాదాపు ఖరారయినట్లు తెలిసింది. ప్రస్తుతానికి మాత్రం రెడ్డి సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇచ్చే అంశంపై ఏకాభిప్రాయం కుదరక పోవడంతో మరి కొంతకాలం పెండింగ్‌లో ఉంచాలని భావిస్తున్నట్లు తెలిసింది. అయితే ఈ సామాజిక వర్గం నుంచి మొదటి నుంచి మంత్రి వర్గం రేసులో ముందంజలో ఉన్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి పేరు ఈ జాబితాలో చేర్చే పక్షంలో నలుగురికి స్థానం లభించనుంది. చివరి నిమిషంలో మంత్రివర్గ విస్తరణలో సుదర్శన్‌రెడ్డి పేరు చేర్చడానికి ఢిల్లీ స్థాయిలో పెద్ద ఎత్తున లాబీయింగ్ జరుగుతున్నట్లు సమాచారం. ఇదే సామాజిక వర్గం నుంచి మంత్రి పదవులను ఆశిస్తున్న వారిలో నల్గొండ జిల్లాకు చెందిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన మల్‌రెడ్డి రంగారెడ్డి కూడా తమ ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు సమాచారం. అయితే ఇప్పటికే రెడ్డి సామాజిక వర్గం నుంచి ముఖ్యమంత్రితో పాటు నలుగురు ఉండడంతో వీరిలో మరొకరికి అవకాశం దక్కుతుందా ? లేదా ? అనేది చర్చనీయాంశంగా మారింది. అయితే మంత్రి పదవులను ఆశిస్తున్న ముఖ్యుల్లో ఒకరికి డిప్యూటీ స్పీకర్ పదవికి ఒప్పించేందుకు అధిష్టానం పెద్దలు ముఖ్యమంత్రి ద్వారా సమాలోచనలు జరుపుతున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా డిప్యూటీ స్పీకర్ పదవికి వివేక్ వెంకటస్వామిని ప్రతిపాదించినా ఆయన తిరస్కరించినట్లు సమాచారం. దీంతో ఆయనకు స్పీకర్ పదవి ఇచ్చి ఆ స్థానంలో ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్‌ను మంత్రి వర్గంలోకి తీసుకునే అవకాశం కూడా లేకపోలేదని అధికార పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.

# ఐదేళ్లలో ఎత్తిపోసింది 162 టిఎంసిలే

బ్యారేజి నిర్మాణం పూర్తి అయ్యింది, 2019-20 సంవత్సరంలో 61 టిఎంసిలు, 2020-21 సంవత్సరంలో 31.82 టిఎంసిలు, 2021-22 సంవత్సరంలో 33 టిఎంసిలు, 2022-23 సంవత్సరంలో 25.97 టిఎంసిలు, 2023-24 సంవత్సరంలో 8.91 టిఎంసిల నీరు కలిపి 162 టిఎంసిలు మేడిగడ్డ నుంచి ఎత్తిపోశారని తెలిపా రు. ఇందులో మళ్ళీ వరదలు రాగానే స ముద్రంలోకి వదిలిని నీరు 63 టిఎంసిలు కాగా, ఐదేళ్ళలో 99 టిఎంసీలతో 22 లక్షల ఎకరాలకు నీళ్లు ఎలా ఇచ్చారో చెప్పాలని మంత్రి ఉత్తమ్ ప్రశ్నించారు.

2022 జులైలో వరదలకు సిరిపురం(అన్నారం) పంప్‌హౌస్ నీట మునిగింది. అదే సంవత్సరం కన్నెపల్లి(మేడిగడ్డ) పంప్ హౌస్ బ్రెస్ట్ వాల్ కూలి పంప్‌హౌస్‌లోని మోటార్లన్నీ దెబ్బతిన్నాయని, ఆ సంవత్సరం 25 టిఎంసిలే నీటిని ఎత్తిపోశారని తెలిపారు. 2023 అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజి కుంగిందని తెలిపారు. బ్యారేజీలు నీటి మళ్లింపు కోసమే కట్టేది. ఫరక్కా బ్యారేజి కట్టింది నీటి మళ్ళింపు కోసమే రాక్ (రాతి) పునాది వల్లే ఆ బ్యారేజి మనగడ సాగిస్తోందన్నారు. 1975లో ఫరక్కా బ్యారేజి కట్టినా ఇప్పటికీ చెక్కు చెదరలేదని, మేడిగడ్డ, అన్నారం, సుం దిళ్ల బ్యారేజీలు ప్రతిపాదించింది బిఆర్ఎస్ హ యాంలోనే, నిర్మాణం జరిగింది కూడా బిఆర్ఎస్ హాయంలోనే, మేడిగడ్డ కుంగింది కూడా బిఆర్ఎస్ హాయంలోనే అని గుర్తుచేశారు. ఫరక్కా బ్యారేజిని నీటి మళ్ళింపు కోసం కడితే కాళేశ్వరం బ్యారేజిలు కట్టింది నిధుల మళ్ళింపు కోసం అని, కెసిఆర్ కుటుంబం అవినీతికి కాళేశ్వరం బ్యారేజిలే ప్రత్యక్ష సాక్షం అని మంత్రి ఉత్తమ్ వివరించారు.

తుమ్మిడి హట్టి వద్ద బ్యారేజిని కడతామని మహారాష్ట్రతో ఒప్పందం చేసుకుని ఏనుగులతో ర్యాలీలు తీయలేదా..? బ్యారేజి కట్టకుండా ఎందుకు పక్కన పెట్టారు ? తుమ్మిడిహట్టి కడితే కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందని, మీకు పైసలు రావనే ప్రధాన కారణ కాదా అని మంత్రి ఉత్తమ్ ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లి దాకా నీటిని గ్రావిటీతో తరలించడానికి వంద కిలోమీటర్ల ఓపెన్ కెనాల్ నిర్మాణం జరిగింది. తుమ్మిడిహట్టి బ్యారేజి కడితే వంద కిలోమీటర్ల దాకా గ్రావిటీతో నీళ్లు వచ్చేది. మేడిగడ్డ వల్ల వంద కిలోమీటర్ల కిందికి వెళ్లి నీటిని ఎత్తిపోయడం, వరదలు రాగానే మళ్లీ నీటిని సముద్రంలోకి వదిలేదయం కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కాదు.. తిప్పి పోతల పథకం అని విమర్శించారు.

ఐదేళ్లలో 162 టిఎంసి నీటిని ఎత్తిపోసి 62 టిఎంసిలను తిరిగి సముద్రంలోకి వదిలేయడానికి కట్టిన పథకం అని ఎద్దేవచేశారు. శ్రీరాంసాగర్, శ్రీపాద ఎల్లంపల్లి, లోయర్ మా నేరు, అప్పర్ మానేరు, సింగూరు రిజర్వాయర్లు మీ హాయంలోనే కట్టలేదు. ఆ ప్రాఎక్టులు కట్టింది కాంగ్రెస్ పార్టీ అని మంత్రి ఉత్తమ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కింద రూ.6,156 కోట్లను వెచ్చించడం జరిగిందని, 2016 నాటికి రూ.11,679 కోట్లను వెచ్చించారని తెలిపారు. కాళేశ్వరం బ్యారేజి వైఫల్యానికి ప్రధాన కారకులు కెసిఆర్, హరీష్‌రావులేనని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. నీటిపారుదల శాఖ మంత్రిగా ఉండి నాసిరకం పనులు చేపట్టి, ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకు ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాల్సిందిపోయి ఎదురుదాడిగి దిగడం అవివేకమన్నారు. మీ కమీషన్ల కక్కుర్తికి కాళేశ్వరం ప్రాజెక్టు బలయిందన్నారు. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేదని ఏరోజు కూడా సిడబ్లూసి చెప్పలేదని, పైసల కక్కుర్తి కోసమే తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టును మార్చారని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజి ప్రాజెక్టు రూ.38వేల కోట్లతో పూర్తి అయితే ఇప్పటికే తమ్మిడిహట్టి నుంచి చేవెళ్ల దాకా 17 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరు అందేదన్నారు.

దాదాపు రూ.62వేల కోట్లు ఆదా అయ్యేవని, వాటితో పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టంపాడు, భీమా, ఎస్ఎల్‌బిసిజి, డిండి, సీతారామ ప్రాజెక్టు, దేవాదుల ప్రాజెక్టు, ఇందిరమ్మ ఫ్లడ్ ఫ్లో కెనాల్ పూర్తి అయ్యేవన్నారు.

బిఆర్ఎస్ తప్పుడు నిర్ణయాలు, కక్కుర్తి వల్ల తెలంగాణ రాష్ట్రానికి, రైతాంగానికి శాశ్వత నష్టం వాటిల్లిందని, ప్రజలపై ఏటా రూ.16వేల కోట్ల వడ్డీల భారం పడుతుందని, బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం అన్ని పంపులు నడిచినప్పుడు విద్యుత్ భారమే ఏడాదికి రూ.10వేల కోట్లు అయ్యేవని, అన్ని విధాలుగా మీ తప్పుడు నిర్ణయాలకు తెలంగాణపై ఆర్థిక భారం శాశ్వతంగా నిలిచిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# కాళేశ్వరంపై సిబిఐ దర్యాప్తు జరగాలి:మంత్రి కిషన్ రెడ్డి

చిట్ చాట్‌లో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై జరిగిన అవినీతి, నిర్మాణ లోపాలపై విచారణ చేపట్టిన జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ తనకు తెలిసిందే చెప్పారని అన్నారు. కమిషన్ ముందు ఏదైతే చెప్పారో, బయట కూడా ఈటల ఒకటే చెప్పారని తెలిపారు. కేసీఆర్ మీద చర్యలు తీసుకోవాలని ఈటెల చెప్పినట్లు కిషన్‌రెడ్డి వెల్లడించారు.

తప్పు చేయలేదు కాబట్టే ఈటల రాజేందర్ కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరు అయ్యారని తెలిపారు. చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ విచారణకు హాజరై చూపించాలని సవాల్ చేశారు. కేవలం మాజీ ఆర్థికమంత్రిగానే ఈటల విచారణకు వెళ్లారని అన్నారు. విచారణలో బీజేపీ స్టాండ్ ఏమిటని కమిషన్ అడగలేదని, అడగదు కూడా అని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ఏం జరిగిందో ఈటల కమిషన్ ముందు వివరించారని కిషన్‌రెడ్డి తెలిపారు. ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి అవినీతికి పాల్పడిన మంత్రులు, ఎమ్మెల్యేలను వదిలేది లేదని చెప్పారని గుర్తు చేశారు. మరి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం సహా ఇతర అన్ని ఆర్థిక అవకతవకలు, కుంభకోణాలపై ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. ఎవరిపై చర్యలు తీసుకున్నారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. కాగా తుమ్మల నాగేశ్వర రావు ఆల్ పార్టీ మంత్రి అని చెప్పారు. టీడీపీ హయాంలో, బీఆర్ఎస్ హయాంలో, ఇప్పుడు కాంగ్రెస్ హయాంలోనూ మంత్రిగా పనిచేస్తున్నారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

**ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగితే తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచింది.**

గత ఎన్నికల్లో ఈవీఎంల ట్యాంపరింగ్ చేసి ఎన్డీఏ పక్షం అధికారంలోకి వచ్చిందని ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగింది నిజమైతే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎలా గెలిచిందని ప్రశ్నించారు. ఎన్డీఏ 11 సంవత్సరాల పాలనపై కాంగ్రెస్ విమర్శలు చేస్తోందని ఆరోపించారు. ఆ విమర్శలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఈ సారి శాసనసభపై ఎగిరేది బిజెపి జెండానే అని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పాకిస్థాన్ ఉగ్రవాదుల చేతుల్లో వందల మంది చనిపోతే కాంగ్రెస్ ఏనాడు స్పందించలేదని, కానీ ఇప్పుడు ఈ అంశంపై విమర్శలు చేస్తున్నారని తప్పుపట్టారు. పాకిస్తాన్ సైన్యం మన దేశ సైనికులను చంపితే ఉగ్రవాద స్థావరాలను సర్జికల్ స్ట్రైక్ పేరుతో ధ్వంసం చేశామని తెలిపారు. అలాగే పహల్గాంలో ఉగ్రవాదులు టూరిస్ట్‌లని చంపితే ఆపరేషన్ సింధూర్ పేరుతో దాడులు చేశామని చెప్పారు. రాహుల్ గాంధీకి దమ్ముంటే తమను విమర్శించాలని, సైనికులని కాదని కిషన్‌రెడ్డి హితవు పలికారు.

**అసలైన వార్ చేస్తోంది బీజేపీ సోషల్ మీడియానే**

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం దేశాన్ని అద్భుతమైన ప్రగతిలో నడిపిస్తోందని, ఎన్నో పథకాలను అమలు చేస్తోందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ చేపట్టిన కార్యక్రమాలను ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు వివరించాలని, వ్యతిరేక ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని ఆయన బిజెపి సోషల్ మీడియా బృందానికి పిలుపునిచ్చారు.

బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన ' బిజెపి సోషల్ మీడియా వర్క్ షాప్'లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కిషన్‌రెడ్డి మాట్లాడుతూ అసలైన వార్ చేస్తోంది బిజెపి సోషల్ మీడియానేనని అభినందించారు. బీజేపీ సోషల్ మీడియా పనితీరు చాలా బాగుందని కిషన్ రెడ్డి ప్రశంసించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలకు ఇచ్చినా హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆయన విమర్శించారు.

దేశంలో గత 11 ఏళ్లుగా సుపరిపాలన సాగుతోందని, అందుకే యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందని అన్నారు. తెలంగాణకు కేంద్రం అన్ని రంగాల్లో నిధులిచ్చిందని తెలిపారు. ఈ విషయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రోజుకో రకంగా బుకాయిస్తోందని విమర్శించారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక అతి త్వరలో ఉంటుందని అన్నారు. సేవ్ తెలంగాణ నినాదంతో తాము ముందుకు వెళ్లబోతున్నట్లు చెప్పారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో మేయర్ పీఠం దక్కించుకోవడమే తమ లక్ష్యమన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణను రక్షించే పార్టీ బీజేపీయేనని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లాల అధ్యక్షులు, ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కుంగితే కూలినట్లా?

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టుతోనే తెలంగాణ సస్యశ్యామలం అవుతుందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు వ్యాఖ్యానించారు. తమ రాజకీయాల కంటే రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమన్నారు. కానీ కాంగ్రెస్‌కు రాష్ట్ర ప్రయోజనాల కంటే..రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని విమర్శించారు. కాళేశ్వరం కూ లిందంటూ కాంగ్రెస్ దుష్ప్రచార చే స్తోందని మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ నో టీసులు, ప్రాజెక్టులపై విపక్షాల విమర్శల నేపథ్యంలో మాజీ నీటి పారుదల శాఖ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు తెలంగాణ భవన్‌లో శనివారం కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజలకు వాస్తవాలు తెలియాలని అన్నారు. కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్‌హౌస్‌లు, 203 కి.మీ. సొరంగాలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కాల్వలు, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్.. 141 టిఎంసిల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తు ఎత్తిపోతలు అని వివరించారు.

కాళేశ్వరం ద్వారా 240 టిఎంసిల నీటి వినియోగం జరుగుతోందని స్పష్టం చేశారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లు మాత్రమే కుంగాయని, అంతమాత్రాన మొత్తం ప్రాజెక్టు కూలినట్లు చెబుతూ అసత్య ప్రచారం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. పిల్లర్ కుంగితే 2 రోజుల్లో ఎన్‌డిఎస్ఎ వచ్చిందని.. మూడు రోజుల్లోనే నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తామని చెప్పారు. కాళేశ్వరం లేకుండా యాసంగిలో పంటలు పండాయని ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కాళేశ్వరం వల్లనే యాసంగిలోనూ పంటలు పండాయని ఉద్ఘాటించారు. ఈ ప్రాజెక్టుకు 3 వనరుల ద్వారా నీటి లభ్యత ఉందని, ఆ నీటితో వేలాది చెరువులు నింపొచ్చు అని పేర్కొన్నారు. మేడిగడ్డ నుంచి మల్లన్న సాగర్ వరకు నిర్మించినవన్నీ వాడకంలోనే ఉన్నాయని తెలిపారు. కాళేశ్వరం కింద కాలువ ద్వారానే 90 వేల ఎకరాలకు నీరు అందించొచ్చని అన్నారు. 2014లో తెలంగాణలో కోటి 31 లక్షల 34 వేల ఎకరాల సాగు విస్తీర్ణం ఉంటే, 2023 నాటికి కాళేశ్వరం ద్వారా సాగు విస్తీర్ణం 2 కోట్ల 20 లక్షల ఎకరాలకు చేరిందని తెలిపారు.

**వాప్కోస్ ఎంపిక చేసిన స్థలమే మేడిగడ్డ...** ప్రాణహిత- చేవేళ్ల ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగేళ్లలో అనుమతులు కూడా సాధించలేదని హరీష్ రావు విమర్శించారు. తమ్మిడిహట్టి వద్ద సరైన నీటి లభ్యత లేకపోవటం, ప్రాజెక్టుకు మహారాష్ట్ర ఒప్పుకోకపోవటం వల్లనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని మేడిగడ్డకు మార్చామని తెలిపారు. తమ్మిడిహట్టి వద్ద ప్రతిపాదించిన బ్యారేజీ నిర్మాణం కోసం ప్రభుత్వ పరంగా, రాజకీయంగా అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ అవేమి ఫలించకపోవడంతో ప్రత్యామ్నాయ స్థలం కోసం ఆలోచన చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ వాప్కోస్ ఎంపిక చేసిన స్థలమే మేడిగడ్డ అని పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర సమస్యలు ఉన్నచోట ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును నాటి కాంగ్రెస్ సర్కారు డిజైన్ చేసిందని, కాళేశ్వరం ప్రాజెక్టుకు మహారాష్ట్ర అభ్యంతరం చెప్పకుండా చర్చలు జరిపినట్లు వెల్లడించారు. భూముల ధరలు పెరగడం, పరిహారం పెంపు వల్ల కాళేశ్వరం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.80 వేల కోట్ల నుంచి రూ.94 వేల కోట్లకు పెరిగిందని వివరించారు. కానీ కాంగ్రెస్ పార్టీ కక్షపూరితంగానే తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. అన్ని అనుమతులతోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించామని చెప్పారు. రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ అసత్య ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. రూ.94 వేల కోట్లు ఖర్చు అయిన ప్రాజెక్టుకు రూ.లక్ష కోట్ల అవినీతి ఎలా అవుతుందని సిఎం రేవంత్‌రెడ్డికి పిల్లనిచ్చిన మామ సూదిని పద్మారెడ్డి చెప్పిన మాటలకు సంబంధించిన వీడియోను ప్రదర్శిస్తూ వివరించారు. ఇప్పుడు దుష్ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష నాయకులే తెలంగాణ నీళ్ల కష్టాలు కాళేశ్వరం ద్వారానే తీరాయని గతంలో కొనియాడారని గుర్తు చేశారు.

**కాళేశ్వరం నీరు ద్వారా పంటలను కాపాడింది కెసిఆరే..** కాళేశ్వరం నీరు ద్వారా పంటలను కాపాడింది మాజీ సిఎం కెసిఆరే అని హరీష్‌రావు ఉద్ఘాటించారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు గోదావరి జలాల్లో 940 టిఎంసిలు కేటాయించారని, తెలంగాణ గోదావరి జలాలను ఏనాడూ 400 టిఎంసిలకు మించి వాడుకోలేదని చెప్పారు. 2007లో ప్రాణహిత- చేవెళ్లకు శంకుస్థాపన జరిగిందని గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పడక ముందు గోదావరి జలాల సద్వినియోగానికి ఎవరూ కృషి చేయలేదని అన్నారు. గోదావరి నది 1465 కిలోమీటర్లు ప్రవహిస్తుంటే, అందులో 750 కిలోమీటర్లు తెలంగాణలోనే ప్రవహిస్తున్నదని, ఉమ్మడి ఎపి రాష్ట్రంలో 1480 టిఎంసిల కేటాయింపులుంటే, తెలంగాణ వాటా 969 టిఎంసిలు అని చెప్పారు. కానీ, వాస్తవంగా అందులో తెలంగాణ వాడకం ఏనాడూ 400 టిఎంసిలు మించలేదని తెలిపారు. 2014 వరకు తెలంగాణలో గోదావరిపై కట్టిన ప్రాజెక్టులు ఎస్సారెస్పీ, దేవాదుల మాత్రమే అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం ఉప్పెనలా వస్తే, తలొగ్గిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టుకు రూపకల్పన చేసిందని గుర్తు చేశారు. ప్రాణహిత-చేవెళ్ల నీటి నిల్వ సామర్థ్యం కేవలం 11 టిఎంసిలు మాత్రమే అని, కాళేశ్వరం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 141 టిఎంసిలు అని తెలిపారు. రెండింటి మధ్య ఎంత తేడా.. 2014 వరకు కాంగ్రెస్ నాయకులు సర్వే, మొబిలైజేషన్ అడ్వాన్సుల కింద రూ.2328 కోట్లు కాంట్రాక్టర్లకు ఇస్తే, పనులు జరగనేలేదని విమర్శించారు. ఇందులో తట్టెడు మట్టి కూడా ఎత్తకుండా మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట రూ.1052 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం స్వాహా చేసిందని స్వయంగా కాగ్ తన రిపోర్టులో వెల్లడించిందని తెలిపారు.

**ఏడేండ్లలో ప్రాణహిత చేవెళ్లకు కాంగ్రెస్ ఒక్క అనుమతి సాధించలేదు...** ప్రాణహిత -చేవెళ్ల ప్రాజెక్టు నాలుగేళ్లలో ఆ ప్రాజెక్టు పూర్తి చేస్తామని అప్పటి కాంగ్రెస్ నాయకులు ప్రగల్భాలు పలికారని.. కనీసం ప్రాజెక్టు అనుమతులు కూడా తీసుకురాలేదని హరీష్‌రావు విమర్శించారు. కేంద్రంలో, మహారాష్ట్రలో, ఎపిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి కూడా ఏడేండ్లలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు ఒక్క అనుమతి సాధించలేదని చెప్పారు. కానీ కెసిఆర్ ప్రభుత్వం ఒకే ఏడాదిలో కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన అన్ని అనుమతులు సాధించిందని తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించకుండానే.. కాల్వల తవ్వకం పనులు చేపట్టారని తెలిపారు. ప్రాణహిత %-% చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా కేవలం 11 టిఎంసిల నీటి మాత్రమే నిల్వ చేసే అవకాశం ఉండేదని, కానీ కెసిఆర్ ముందుచూపుతో కాళేశ్వరం ద్వారా 141 టిఎంసిల నీరు నిల్వ ఉండేలా 16 రిజర్వాయర్ల నిర్మాణం జరిగిందని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, మేడారం, మల్కపేట, అనంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, బస్వాపూర్, గంధమల్ల, కొండం చెరువు, భూంపల్లి, మోతె, ధర్మారావుపేట, కాటేవాడి, ముద్దోజి వాడి, తిమ్మక్కపల్లి రిజర్వాయర్లలో 141 నీటి నిల్వ సామర్థ్యం ఉందని తెలిపారు. ఒక్క మల్లన్న సాగర్‌లోనే 50 టిఎంసిల నీటి నిల్వ ఉంటుందని చెప్పారు. ఎస్సారెస్పీకి నీళ్లు రానప్పుడు, కడెం నిండకుండా ఎల్లంపల్లికి కూడా నీళ్లు రానపుడు, మేడిగడ్డలో నీళ్లు ఉంటాయని, ఎక్కడా నీళ్లు లేనపుడు కూడా నీళ్లు లభ్యమయ్యే పాయింట్ మేడిగడ్డ అని పేర్కొన్నారు.

**కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి కల్పతరువు..** కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి కల్పతరువని హరీష్ రావు వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మొత్తం 20 లక్షల 33 వేల 572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం కింద ఒక్క ఎకరా పారలేదని సిఎం రేవంత్ రెడ్డి అంటే, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 50 వేల ఎకరాలు మాత్రమే సాగు అయిందని అంటారని, ఇంకో కాంగ్రెస్ నాయకుడేమో లక్ష ఎకరాలే పారిందని అన్నారని చెప్పారు.

# మూడు రోజుల్లో ఏడుగురు హతం

మూడు రోజుల్లో ఎదురుకాల్పుల్లో మరణించిన ఏడుగురి లో ఇద్దరిని గుర్తించగా మరో ఐదుగురి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతున్నట్లు బీజాపూర్ జిల్లా ఎస్‌పి జితేంద్ర యాదవ్ తెలిపారు. ఎన్‌కౌంటర్ మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నారు. ఎదురుకాల్పుల ఘటనపై బస్తర్ ఐజి సుం ద ర్ రాజ్ ఎప్పటికప్పుడు ఆరాతీస్తున్నారు. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం. ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన సుధాకర్‌పై రూ. కోటి, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆడేలు అలియాస్ భాస్కర్‌పై రూ.25 లక్షల రివార్డు ఉంది. వీరిద్దరూ మొదటి రెండు రోజుల్లోనే మరణించారు. మూడవ రోజు శనివారం జరిగిన ఆపరేషన్‌లో భద్రతా దళాలు మరో ఐదుగురు నక్సలైట్లను హతమార్చాయి. అయితే మరణించిన నక్సలైట్ల సంఖ్య దీని కంటే ఎక్కువగా ఉండవచ్చని అంచనా, ఈ సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. నేషనల్ పార్క్ ప్రాంతంలో శుక్రవారం రాత్రంతా కాల్పులు కొనసాగాయి. భద్రతా దళాల బృందాలు మొత్తం ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయి. అడవిలో దాక్కున్న నక్సలైట్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఇప్పటివరకు జరిగిన ఆపరేషన్లలో ఆటోమెటిక్ రైఫిల్స్, పేలుడు పదార్థాలు, వైర్‌లెస్‌సెట్‌లు, బుల్లెట్ బెల్టులు, పెద్ద మొత్తంలో వివిధ పత్రాలను స్వాధీనం చేసుకున్నాయి.

# ఆరు గ్యారెంటీలతో ప్రజలను.. ఆశపెట్టి ఉద్యోగులను ప్రభుత్వం మోసం చేసింది

ఎప్పటికప్పుడు చెల్లిస్తామని, పిఆర్‌సి ద్వారా మెరుగైన ఫిట్‌మెంట్ ఇస్తామనే హామీలతో పాటు ఉద్యోగులకు ఎన్నో వాగ్దానాలు చేసిందని గుర్తు చేశారు. ఏ ఒక్క హామీని నిలబెట్టుకోకపోగా ఐదు డి.ఎలను పెండింగ్‌లో పెట్టి ప్రభుత్వం ఉద్యోగులను ఇబ్బంది పెడుతోందని పేర్కొన్నారు. జులై ఒకటిన చెల్లించాల్సిన మరో డి.ఎను కలువుకుంటే మొత్తం ఆరు డి.ఎలను ఈ ప్రభుత్వం ఉద్యోగులకు బాకీ పడిందని చెప్పారు. ఇప్పుడు ఒక జి.ఒ ఆరు నెలల తర్వాత ఇంకో జి.ఒ ఇస్తామని ప్రభుత్వం కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం అంటే ఉద్యోగులను వంచించడమే అని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలతో సామాన్య ప్రజలకు దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఉద్యోగులను అలాగే మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా పిఆర్‌సి వేయలేదన్నారు. కనీసం మధ్యంతర భృతి ఇచ్చే ప్రయత్నం చేయకపోగా ఉద్యోగులను నిందించేలా ప్రభుత్వం మాట్లాడుతోందని చెప్పారు. దసరా పండగలోపు పెండింగ్‌లో ఉన్న ఆరు డి.ఎల్లో మూడు డి.ఎలు ఇవ్వకపోతే ఉద్యోగుల పక్షాన ఉద్యమిస్తామని హెచ్చరించారు. వెంటనే పిఆర్‌సి నియమించి ఉద్యోగులకు మెరుగైన ఫిట్‌మెంట్ ఇవ్వాలని, పిఆర్‌సి అమలు చేసే వరకు ఉద్యోగులకు ఐఆర్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎంఎల్‌సి కవితను కలిసిన వారిలో తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అధ్యక్షులు నాగరాజు, రేవంత్ తదితరులు ఉన్నారు.

# కాళేశ్వరానికి, సబ్ కమిటీకి సంబంధమే లేదు

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టు కు అప్పటి మంత్రివర్గం ఆమోదం లేదని మంత్రి తు మ్మల నాగేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దీ నికి మంత్రివర్గం ఆమోదం ఉన్నట్టు అప్పటి ఆర్థికశా ఖ మంత్రి, ప్రస్తుత ఎంపీ ఈటల రాజేందర్ కాళేశ్వ రం కమిషన్‌కు చెప్పిన మాట పచ్చి అబద్ధమని తు మ్మల ఖండించారు. దీంతో ఈ అంశం రాజకీయవర్గాలలో ప్రకంపనలు సృష్టిస్తోంది. 'కాళేశ్వరం ప్రాజెక్టు మంజూరు అంశం ఎప్పుడూ కేబినెట్ ముందు కు రాలేదు%ొ% క్యాబినెట్ అప్రూవల్ లభించలేదు..కాళేశ్వరం ప్రాజెక్టు కు సంబంధించి తాము సబ్ కమిటీ గా ప్రభుత్వానికి రిపోర్టు ఇవ్వలేదు..కాళేశ్వరం డైరెక్ట్‌గా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌తో కార్యరూపం దాల్సింది. మూడేళ్ళ తర్వాత కేవలం సవరించిన అంచనాలు మాత్రమే క్యాబినెట్‌కు ముందుకు వచ్చాయి' అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం మధ్యాహ్నం సచివాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాజీ ఆర్థిక మంత్రి, ప్రస్తుత మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ కాళేశ్వరం కమిషన్ ముందు తన పేరును ప్రస్తావించడంతో స్పందించినట్లు ఆయన స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేబినెట్ సబ్ కమిటీ రిపోర్టు ఇచ్చిందని, కేబినెట్ ఆమోదించిందంటూ ఈటల రాజేందర్ అబద్ధాలు మాట్లాడారని మంత్రి తుమ్మల తెలిపారు. ముందు మేడిగడ్డ మంజూరు జీవో వచ్చిందని, అది 2016 మార్చి ఒకటో తేదీన జీవో(నెం.231), ఆ తర్వాత పదిహేను రోజుల తర్వాత రీ ఇంజినీరింగ్ జీవో వచ్చిందని మంత్రి వివరించారు. అది 2016 మార్చి 15న సబ్ కమిటీ జీవో (నెం.655) అని, తాను అందులో సభ్యుడిగా ఉన్నానని, అయితే కేబినెట్ సబ్ కమిటీకి, మేడిగడ్డ మంజూరుకు సంబంధం లేదని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ఆన్‌గోయింగ్ ప్రాజెక్టుల స్థితిగతుల మీదనే కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైందని, తనకు అబద్ధం ఆడాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. మధ్యలో మిగిలిపోయిన నాలుగు ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేసుకోవడానికి, వాటి స్థితిగతులు, ఆ ఇంజినీరింగ్ వర్క్ ఏరకంగా ముందుకు తీసుకువెళ్లాలనే దానిపై డిపార్ట్‌మెంట్‌ను సంప్రదించి మంత్రివర్గ ఉపసంఘం రిపోర్టు ఇచ్చిందని తెలిపారు. ఆ రిపోర్టు తనవద్ద ఉందని, అందులో కాళేశ్వరం బ్యారేజీలకు సంబంధించిన అంశాలు ఏవీ లేవని మంత్రి తుమ్మల వివరించారు.

**కాళేశ్వరానికి లెంకపెట్టడం తగదు :** ప్రాణహిత, దేవాదుల, కాంతనపల్లి, తుపాకుల గూడెం, సమ్మక్క సారక్క ప్రాజెక్టుల మీద సబ్ కమిటీ వేసి వాటిల్లో మిగిలిపోయిన పనులు ఏవిధంగా చేస్తే బాగుంటుందని ఆ శాఖతో సంప్రదించి తాము రిపోర్టు ఇచ్చామన్నారు. దానికి, కాళేశ్వరానికి లంకెపెట్టి ఆనాడు తుమ్మల నాగేశ్వరరావు కూడా సంతకం పెట్టారని ఈటల రాజేందర్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాజకీయాలు వేరు%ొ%రాష్ట్ర అభివృద్ధి వేరు అనే విషయాన్ని బిజెపి పార్టీ పెద్దలు గుర్తించాలని ఆయన హితవు పలికారు. తనకు ఉన్న చిన్నపాటి పరిజ్ఞానానికి రాష్ట్ర అభివృద్ధి కోసం సూచనలు చేశానని, అయితే జరగనిది జరిగినట్లుగా చెప్పి కాళేశ్వరం కమిషన్‌ను, ప్రజలను తప్పుదోవ పట్టించడం ఈటెల రాజేందర్‌కే చెల్లిందని దుయ్యబట్టారు.

# కాంగ్రెస్ పాలనలో అన్నీనిందలు, దందాలు, చందాలే

ప్రస్తుతం నిందలు, దందాలు, చందాలు.. అనే విధానం కొనసాగుతోందని విమర్శించారు. బిఆర్ఎస్ మీద నిందలు, బిల్డర్లు కాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలు.. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పని అని ఆరోపించారు. కాళేశ్వరంలో ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాళ్లు అంటే.. దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బిజెపి వాళ్లు అంటున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమానికి శీర్షిక నీళ్లు, నిధులు, నియామకాలు అని, అందుకే పదేండ్ల కెసిఆర్ ప్రభుత్వం ఈ మూడు రంగాల్లో సంపూర్ణమైన న్యాయం చేసిందని తెలిపారు. నీళ్ల విషయంలో కృష్ణా, గోదావరిలో ప్రతినీటి బొట్టును ఒడిసిపట్టి చుక్క నీటిని వదలకుండా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును కాలంతో పోటీపడి కట్టినా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని దాదాపు 90 శాతం పూర్తిచేసినా, సీతారామ ప్రాజెక్టును కూడా 90 శాతం పూర్తిచేసి తెలంగాణ రైతాంగం ప్రయోజనం కోసం కెసిఆర్ సర్కార్ నిరంతరం పనిచేసిందని చెప్పారు. గుజరాత్లో మార్బీ అనే ప్రాంతంలో ఒక పెద్ద బ్రిడ్జి కూలి పోయి 140 మంది చనిపోయినా ఎన్‌డిఎస్ఎ గానీ, మరో ఏజెన్సీ గానీ వెళ్లలేదని మండిపడ్డారు. 140 మంది చావులకు ఫలానావాడు బాధ్యుడని ఏ ఏజెన్సీ గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ మాట్లాడదు అని, బీహార్‌లో నాలుగు రోజులకి ఒక బ్రిడ్జి కూలిపోతున్నా అడిగే నాథుడు లేదని అగ్రహం వ్యక్తం చేశారు. కానీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోయి రూ.100 కోట్లు నష్టం జరిగితే ఎన్‌డిఎస్ఎ రాలేదని, అలానే అవినీతి, కమీషన్ల కక్కుర్తితో ఎస్ఎల్బీసీ టన్నెల్ కుప్పకూలిపోయి 8 మంది చనిపోయినా.. ప్రమాదం జరిగి 100 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కేంద్రంలో ఉండే ఒక్క మంత్రి ఒక్క మాట కూడా మాట్లాడరు అని విమర్శించారు. అలాగే వట్టెం పంప్ హౌస్ మునిగిపోతే దాని గురించి మాట్లాడే వాళ్ళు లేరని, పెద్ద వాగు ప్రాజెక్ట్ రెండు సార్లు కొట్టుకు పోయినా అడిగేవాడు లేరని పేర్కొన్నారు. కానీ కాళేశ్వరంలో 100 కాంపోనెంట్లు ఉంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే బిజెపి వాళ్లు రెండు రోజుల్లో ఎన్డీఎస్ఏ రిపోర్టును వారి పార్టీ ఆఫీసులో తయారు చేసి ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం చేశారని అన్నారు. దానికి తిరుగులేని విధంగా ఎల్ అండ్ టీ సంస్థ ఎన్డీఎస్ఏ నివేదికను తిరస్కరిస్తున్నామని స్పష్టం చెప్పిందని చెప్పారు. ఆ రిపోర్టు చెత్తబుట్టలో పడేయడానికి తప్ప ఎందుకు పనికిరాదని ఎల్ అండ్ టి సంస్థ చెప్పిందని పేర్కొన్నారు. మేడిగడ్డ బ్యారేజీని కట్టిన సంస్థ పనికిరానిదైతే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని అదే సంస్థతో ఎందుకు కట్టించారని సిఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ కార్యాలయాన్ని కూడా తెలంగాణ నుంచి పోయిన మూటలతో కట్టారని ఆరోపించారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు కుమ్మక్కై కెసిఆర్‌పై అభాండాలు వేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ పేరిట రేవంత్ ప్రభుత్వం నాటకాలాడుతోందని మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజ్‌కు వెంటనే రిపేర్లు చేసి నీళ్లివ్వాలని తాము గతంలో కోరినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఏనాటికైనా కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని కెటిఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ -బిజెపి కలిసి తెలంగాణ రైతుల బొండిగె పిసికే కుట్ర చేస్తున్న నేపథ్యంలో జిల్లాల వరకూ వెళ్లి వాస్తవాలు చెబుతామని తెలిపారు. మేడిగడ్డ పిల్లర్లకు మరమ్మత్తు చేసి రైతులకు నీళ్ళు ఇచ్చే అవకాశం ఉన్నా.. కుంటిసాకులతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## తెల్కపల్లి మండలం కేంద్రం లో 619 లబ్ధిదారులకి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ లబ్ధిదారుల కండ్లలో నూతన ఉత్తేజం డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



**తెలకపల్లి. ఈరోజు తెలంగాణ జూన్ 7** నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని తెల్కపల్లి మండల కేంద్రంలో %దీూ=% ఫంక్షన్ హాల్ లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగర్ కర్నూల్ శాసనసభ్యులు . కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గారు స్వయంగా లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు మాట్లాడుతూ.. ఇల్లు అనేది ప్రతి మనిషి కల. ఆ కలను సాకారం చేయడమే ఇందిరమ్మ హౌసింగ్ పథక లక్ష్యం. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచి, గృహ నిర్మాణానికి ఈ మంజూరు పత్రాలు అండగా ఉంటాయి. ఇదే చైతన్యంతో నియోజకవర్గంలోని ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ఇల్లు అందించాలన్నదే మా సంకల్పం. ప్రజల మద్దతుతో ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తాం అని తెలిపారు..ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ గారు,స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు. పత్రాలు అందుకున్న లబ్ధిదారులు, తమ జీవితాల్లో ఇది ఓ మైలురాయిగా నిలుస్తుందని భావిస్తూ, ప్రభుత్వానికి, ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు..

### త్యాగం, ప్రేమ, సమానత్వానికి ప్రతీక బక్రీద్
### ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**శేర్లింగంపల్లి ఆల్విన్ కాలనీ ఈరోజు తెలంగాణ. జూన్ 7** శేరిలింగంపల్లి నియోజకవర్గం 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తా వద్ద ఉన్న ఈద్గా గ్రౌండ్లో ముస్లిం మైనార్టీ మరియు ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలకు ముఖ్యఅతిథిగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ త్యాగం, ప్రేమ, సమానత్వానికి ప్రతీక బక్రీద్ పండుగ అన్నారు. కులమతాలకు అతీతంగా డివిజన్ లోని ప్రజలందరూ అన్ని పండుగలు కలిసిమెలసి చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## అక్రమ గ్రావెల్ క్వారీని ఆపకపోతే మెషినరీలనుపగులకొడుతాం :సీపీఐ.నారాయణ మాస్ వార్నింగ్:



**ఈరోజు తెలంగాణ. జూన్ 7** చిత్తూరు జిల్లా,నగరి నియోజకవర్గం,నగరి రూరల్ మండలం,గుండ్రాజు కుప్పం దళితవాడ ఆనుకుని ఉన్న గ్రావెల్ క్వారీలో పరిమితికి మించి గ్రావెల్ మైనింగ్ చేయడంతో పాటు,జాతీయ రహదాలు పనులు కంటూ సాకులు చెపుతూ తమిళనాడుకు తరలించి డబ్బులు దండుకుంటున్న క్వారీ యజమానులకు సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి.డాక్టర్.కే.నారాయణ మాస్ వార్నింగ్ ఇచ్చారు, పరీమతులకు మించి గ్రావెల్ తవ్వకాలు చేపట్టడంలో భాగంలో ఇష్టానుసారంగా బాంబ్ బ్లాస్టింగ్ చేయడం తో గుండ్రాజుకుప్పం దళితవాడలోని ఇల్లులకు పగుళ్లు ఏర్పడుతున్నాయని, గుట్టని ఆనుకుని ఉన్న పచ్చని పొలాల్లో మేస్తున్న పాడి పశువులు బాంబ్ బ్లాస్టింగ్ మరియు మిషనరీ శబ్దాలకు భయభ్రాంతులకు గురవుతున్నాయని, రాత్రిపూట కూడా భారీ మెషిన్ తో తవ్వకాలు చేపట్టడంతో చిన్న పిల్లలు,వృద్దులు,వ్యాధిగ్రస్తులు ఇబ్బందులకు గురవుతున్నారు,ఇలా రాజకీయ మరియు అధికారుల అండదండలతో అక్రమంగా వారి నడుపుతున్న యజమానులు తక్షణమే ఆపేయాలని సంబంధిత రెవెన్యూ మరియు మైనింగ్ అధికారులు కూడా అక్రమ గ్రావెల్ క్వారీని మూసేందుకు చర్యలు చేపట్టాలని లేకపోతే తాము నగరి మండలంలోని దళితవాడలో ఉన్న ప్రజలను భారీ ఎత్తున సమీకరించి చేసి మిషన్లను పగలగొడతామని మాస్ వార్నింగ్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి.రామానాయుడు, చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి.కోదండయ్య,నగరి పట్టణ కార్యదర్శి.వేలన్, ఏఐటిసి నాయకులు.భాషా,రాజేంద్రన్ స్థానిక యువకులు వేణుగోపాల్,నేతాజీ,దిలీప్, ఏ.జీ.ప్రశాంత్,నరేష్,సురేష్,కుమరేశ్, రాజకోటి తదితరులు పాల్గొన్నారు.

# భక్తి విశ్వాసాలకు బక్రీద్ పండుగ ప్రతీక

### షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"



**షాద్ నగర్. ఈరోజు తెలంగాణ. జూన్ 7** ఫరూక్ నగర్ ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే హాజరైన షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, జమ్రుద్ ఖాన్ తదితరులు ఈద్ ఉల్-అధా (బక్రీద్) పర్వదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులకు షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఫరూక్ నగర్ ఈద్గా వద్ద బక్రీద్ పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఈదుల్ అదా నమాజ్ ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరయ్యారు. మున్సిపల్ శాఖ ఏర్పాటు చేసిన శుభాకాంక్షలు వేదిక వద్ద ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఏసిపి లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీఐ విజయ్ కుమార్, పట్టణ మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా, జమృత్ ఖాన్ తదితరులు ముస్లిం సోదరులకు అలైబలై తీసుకుంటూ శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఈద్గా వద్ద మీడియాతో మాట్లాడుతూ.. త్యాగానికి, సహనానికి, భక్తి విశ్వాసాలకు బక్రీద్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. శాంతి, కరుణ, సహనం, సామరస్యం, ఐకమత్యం, సోదరభావం స్ఫూర్తితో ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా భాగస్వామ్యం, దానధర్మం, గౌరవం, అవసరమైన వారికి సాయం చేయడం బక్రీద్ పండుగ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని సందేశాన్ని బక్రీద్ ఇస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు..

## సోదర భావంతో కలిసిమెలిసి ముందుకు సాగాలి ఎమ్మెల్యే . డాక్టర్. కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి





**నాగర్ కర్నూల్. ఈరోజు తెలంగాణ. జూన్ 7** ఇస్లాం మతానికి మూల స్తంభాలైన ఈమాన్ నమాజ్ రోజా జకాత్ హజ్ సూత్రాలను పాటిస్తూ ముస్లింలు సోదర భావంతో ముందుకు సాగుతూ పండగలను జరుపుకోవడం హర్షనీయమని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి గారు అన్నారు % బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్ రెడ్డి గారు ,ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మానవాళిని జాగృతపరిచి, మనలోని త్యాగనిరతిని చాటిచెప్పేపవిత్రమైన .ఈ వేడుకను సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే గారు అన్నారు..ఈ కార్యక్రమంలో మత పెద్దలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ముఖ్య నేతలు పాల్గొన్నారు

## కుత్బుల్లాపూర్ గ్రామ సీపీఐ శాఖ కార్యదర్శిగా పొన్నాల యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నిక




**అబ్దుల్లాపూర్ మెట్: జూన్ 7 ఈరోజు తెలంగాణ ప్రతినిధి మిమిక్రీ యాకన్న:**
అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలోని కుత్బుల్లాపూర్ గ్రామ సీపీఐ శాఖ సమావేశంలో శాఖ కార్యదర్శిగా పొన్నాల యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శిగా రమేష్, రేణుక ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి హాజరై ప్రసంగించారు. నూతనంగా ఎన్నికైన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ ,రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ అజ్మీరా హరి సింగ్ నాయక్ ,రంగారెడ్డి జిల్లా ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శి వేణుగోపాల చారి , అబ్దుల్లాపూర్మెట్ మండల్ కార్యవర్గ సభ్యులు పొన్నాల యాదగిరి, బాల్ రెడ్డి, గణేష్, గోపి,లావణ్య తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పంపిణీ ఎమ్మెల్యే



**నాగర్ కర్నూల్ కర్నూల్. ఈరోజు తెలంగాణ. జూన్ 7** భల్లాన్ పల్లి గ్రామానికి చెందిన వ్యక్తులకు ఈరోజు ఇందిరమ్మ ఇండ్లు 25 మందికి అమలు కావడం జరిగింది తాడూరు మండలం ఎమ్మార్వో ఆఫీస్ లో ఈరోజు గౌరవనీయులు డాక్టర్ డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి గారు ప్రొసీడింగ్ కాపీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వనంపల్లి జైపాల్ రెడ్డి,మండలి రవి, మండలి శ్రీశైలం, పోలేమోనీ మల్లేష్, గోనెలి సాయి, కుమ్మరి ప్రసాదు, మరియు తదితరులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది ఇందిరమ్మ ఇండ్లు అందరూ తప్పనిసరిగా 50 నుండి 60 గజాల లోపు కట్టుకోవాలని అధికారులు చెప్పడం జరిగింది. ఇండ్లు లేనటువంటి వారు రెండో దఫాలో తప్పకుండా ఇస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది.

## గత ఎనిమిది సంవత్సరాల లీకేజీ డ్రైనేజీలను రిపేరు చేయించిన రవి యాదవ్...

**రంగారెడ్డి జూన్ 7 ఈరోజు తెలంగాణ న్యూస్ ప్రతినిధి ఆర్కే ,**
శేర్లింగంపల్లి 106 డివిజన్ రాజీవ్ గృహకల్పలో గత ఎనిమిది సంవత్సరాల నుండి రోడ్లమీద ఇండ్ల నుండి డ్రైనేజీ నీరు లీకేజీ అయి పారుతుండడంతో స్థానిక కాలనీవాసులు అనేక రోగాల పాలైన జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకున్న పాపాన కాలనీవాసులో వాపోయారు, ఏంది మీది సంవత్సరాలుగా కాలనీవాసులు ఇబ్బంది పడుతుంటే కొంతమంది మహిళలు డ్రైనేజీ పనులను అడ్డుకున్నారు, దీంతో స్థానిక కాలనీవాసులు సంబంధిత పోలీసులను పిలిపించి శాంతియుతంగా పనులు జరిపించుకోవాలని గత ఎనిమిది సంవత్సరాల నుండి రోడ్ల నుండి మురుగునీరు ప్రవహిస్తున్న వాళ్ల చేసేది మంచి పని అని



అడ్డుకున్న మహిళలను మందలించారు, దీంతో మహిళలు తమ ఇండ్లలోకి వెళ్లిపోయారు, అనిల్, దీప, ఎల్లేష్, భక్తరాజు, లలిత మ్మ, లతోపాటు 30 మంది మహిళలు ఉదయం నాలుగు గంటల వరకు పనులు పూర్తయ్యేంత వరకు వేచి ఉన్నారు.

# పొగాకు పంటలో ఎరువుల యాజమాన్యం.!

ఆరు నుండి ఎనిమిది వారాల వయసుగల నారును పొలములో నాతవలెను. ఆగష్టు, సెప్టెంబరు మాసము బీడీ పొగాకు, సెప్టెంబరు, అక్టోబరు మాసములు నాటు పొగాకు నాట్లు వేయుటకు అనువైనవి. బీడీ పొగాకు మొక్కలకు 75ఐ75 సెం.మీ దూరము, నాటు పొగాకుకు 70ఐ70 సెం.మీ దూరము ఇవ్వవలెను.అరోగ్యవంతమైన నారు మొక్కలు పొగాకు పంట అధిక దిగుబడికి, నాణ్యతకు ప్రధమ సోపానము. కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ గత 6 దశాబ్దాలుగా ఆరోగ్యవంతమైన నారు మడులను పెంచడానికి, నాణ్యత గల పొగాకును పండించడానికి కృషి చేస్తూ, మేలైన యాజమాన్య పద్ధతులను కనుగొని, వ్యవసాయంలో ఖర్చుతగ్గించడానికి అనువైన సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించింది.

ప్రధాన పొలంలో మొక్కల స్థానాన్ని నిలువుగా, అడ్డంగా నడిపి గుర్తిస్తారు. పరస్పరం ఖండించుకునే బిందువుల వద్ద నారు మొక్కలు జాగ్రత్తగా నాటుతారు. నాటి సమయంలో తగినంత తేమ ఉండేట్లు చూస్తే వారు మొక్కలు స్థిరపడతాయి. వానలు లేకపోతే నాటి స్థలాలకు నారు మొక్కలు నాటే ముందు కుండతో నీరు పోస్తారు.

**ఎరువుల యాజమాన్యం:**

ఒక హెక్టారు బీడీ పొగాకుకు 110 కిలోల నత్రజని, 70 కిలోల పాస్ఫరసు 50 కిలోల పొటాష్ నిచ్చు ఎరువులను, నాటు పొగాకుకు 40 కిలోల నత్రజని, 50 కిలోల పాస్ఫరము, 50 కిలోల భాస్వరాన్నిచ్చే రసాయనక ఎరువులు వాడాలి. నత్రజని ఎరువును రెండు సమభాగాలుగా చేసి నాటడానికి ముందు, నాటిన 25-30 రోజుల లోపల వేసుకోవాలి. భాస్వరము, పొటాష్ ఎరువులను ఒక మోతాదులో వేయాలి. పొటాష్ ఎరువును సల్ఫేట్ ఆఫ్ పొటాష్ రూపంలో ఇవ్వాలి. ఎరువులను మొక్కలను నాటుటకు ఒక వారము రోజులు ముందుగా మొక్కలు నాటు దాళ్ళలో, నాగటి చాళ్ళు తీసి వేయాలి.

సేద్యం మూడు పళ్ళ గొర్రుతో గాని, గుంటకతో గాని చేయవలెను. నేలలో వున్న తేమను బట్టి పైరు పెరుగుదలను బట్టి చేనులో వున్న కలుపును బట్టి ఎడసేద్యము చేసుకొనవలెను.మొగ్గ ప్రారంభమయ్యే దశలో బీడి పొగాకులో 14 నుండి 16 ఆకులు, నాటు పొగాకులో 16 నుండి 18 ఆకులు వుంచి కొమ్మ త్రుంచవలెన్. కొమ్మ తుంచిన నాలుగైదు రోజులలో పిలకలు వచ్చుట ఆరంభమగును. అందువలన ప్రతి ఐదు, ఆరు రోజులకు ఒకసారి చేతితోగాని లేక రసాయనిక మందులతో గాని పిలకలను తీసివేయవలెను. పెండిమిథాలిన్ 1.5% లేదా డెకెనాల్ 7% లేదా రాయల్డన్ 4% లేదా నీమ్ ఆయిల్ ఎమల్షన్ 35% వాడి పిలకలు రాకుండా నివారించుకోవచ్చును. నత్రజని అమ్మోనియం ఫాస్ఫేట్ రూపములోను భాస్వరమును, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, డై అమ్మోనియం ఫాస్ఫేటు రూపములోను మరియు పొటాషియంను సల్ఫేటు ఆఫ్ పొటాష్ రూపములో వేయాలి. నికోటియానా టబాకమ్ వంగడాలను దేశీ రకాలు అంటారు. వాటికి పొడవైన మొక్కలు, పొడవైన, వెడల్పైన ఆకులు. సాధారణంగా పింక్ పువ్వులు ఉంటాయి.టబాకమ్లో ప్రత్యేక వంగడాలు సిగరెట్, బీడి, హుక్కా నమలటం, నశ్యం పొగాకుకు దొరుకుతాయి. పొగాకు కింద వున్న మొత్తం విస్తీర్ణంలో 25% ఎఫ్.సి.వి.కింద 31% బీడి, 26% నమిలేది, హుక్కా 7.5% నాటు, 10.5% చుట్ట, చెర్రూట్లు లంక, ఐ పొగాకులు సాగు చేయబడుతున్నాయి.

పొగాకు పంటలో ఎరువుల యాజమాన్యం.!

**సాగుచేసే వంగడాలు:**

ఆంధ్రప్రదేశ్లో ప్రధానంగా సిగరెట్ పొగాకు, నాటు పొగాకు, బర్లీ పొగాకు, బీడి పొగాకు సాగు చేస్తారు.

**సిగరెట్ రకాలు:**ముఖ్యమైన సాగుచేసే వంగడాలు: ఎఫ్.సి.వి. పొగాకు, కేంద్రపోగాకు పరిశోధన సంస్థ (సి.టి.ఆర్.ఐ) స్పెషల్, కనకప్రభ, ధనబాయి, డెలెస్ట్, వర్జీనియాగోల్డ్, వైట్ గోల్డ్, 16/103 నాటు పొగాకు రకాలు: తోక ఆకు యన్ -1, కర్ర విత్తనం యన్-2, నీటివిత్తనం, కందుకూరు పెద్ద, సురకత్తి, జవలన్, ఏనుగుదేవి, సంఘుమెడ విత్తనం, గొర్రెగొమ్ము, డి.జి. -3, యన్.జి-3, డి.ఆర్ 1. బర్లీ పొగాకు రకాలు: అతి సామాన్యంగా పెంచే వంగడాలు: 1. బర్లీ-21, 2. కెప్టై-8 3. కెప్టై-16,4, హెచ్.డి.బి.ఆర్.జి.

తలలు నరకటం, పిలకలు తీసివేయటం: (ట్రాపింగ్, డిసక్కరింగ్)

తల నరకడం (టాపింగ్) చర్యలో పుష్పగుచ్ఛం బయటకు వచ్చే ముందుగాని, వచ్చిన తరువాత గానీ కొనమొగ్గను తీసివేయడం జరుగుతుంది. తలనరికిన తర్వాత గ్రీవపు మొగ్గలు క్రియాశీలమై పిలక అనే ప్రకాండాలను ఉత్పత్తి చేస్తాయి. పిలకలు తీసివేయటాన్ని "డీ సక్కరింగ్" అంటారు. తల నరకటం పిలకలు తీసివేయటం. లక్ష్యం, మొక్క పోషకాలను పుష్పాలకు విత్తనాలకు పోకుండా ఆకులకు మళ్ళించటమే. ఫలితంగా ఆకు పరిమాణం పెరుగుతుంది. పొగాకు దిగుబడి, నాణ్యత పెరుగుతాయి.

మొదటి పువ్వు తెరుచుకున్నప్పుడు మామూలు టాపింగ్ క్రింద తక్కువ టాపింగ్తో పోలిస్తే అదే సమయంలో చేస్తారు. కానీ అదే సమయంలో మరో



2 ఆకులు ఎక్కువ తీస్తారు. టాపింగ్ లేనిదానితో పోలిస్తే గరిష్ట క్యూరింగ్ చేసిన ఆకు దిగుబడి లభిస్తుంది. అయితే తేలిక నేలల్లో పెంచిన ఎఫ్.సి.వి.పొగాకును మాత్రమే టాపింగ్ చేస్తారు. కానీ ఇదే పొగాకు భారీ నేలల్లో లేదా ఎరువు వేసిన నేలల్లో టాపింగ్ చేయరు. పిలకలు పట్టుకోవడానికి వీలుగా ఉండే పరిమాణం చేరుతుండగా సాధారణంగా 2,3 సార్లు పిలకలను చేతితో తీసిస్తారు. పిలకలు తొలగించిన వెంటనే ఆకు, కాండం కలిసి చోట ఒక చుక్క కొబ్బరి నూనె వేసి పిలకలను అదుపులో ఉండవచ్చు. ఈ నూనె గ్రీవపు మొగ్గల అభివృద్ధిని నిరోధిస్తుంది. అయితే ఆకులపై పడినచో ఆకు నాణ్యత దెబ్బతింటుంది. అందువలన సి.టి./ఆర్. ఐ వాళ్ళు 'సక్కరవుట్ 3.5% మొక్కకు 10 మిల్లీలీటర్లు చొప్పున పైనుండి 5-6 ఆకుల మొదళ్ళలో వేయుట ద్వారా లేక వేప నూనె ఎమల్షన్ రసాయనం వాడుట ద్వారా పిలకలను నిరోధించవచ్చును.

పంట బాగా పెరిగితే టాపింగ్ ఆలస్యంగా చేయడం మంచిది. ఉత్తరం వైపు తేలిక నేలల్లో సాగుచేసి పొగాకులో బడ్ టాపింగ్ 24 ఆకులు ఉంచి, తరువాత దక్షిణ వైపు తేలిక నేలలు, సాంప్రదాయ నల్లనేలల్లో లేత ఆకుపచ్చ రకాలను మొదటి పుష్పం విచ్చుకునే దశలో, నీటి ఆధారిత / వర్షాధార నాటు పొగాకులో 14-16. ఆకులు ఉంచి, లంక పొగాకులో 12-14 ఆకులు ఉంచి మిగిలినవి తీసేస్తారు. బర్లీ పొగాకులో గోదావరి జిల్లా, గుంటూరు, తెలంగాణాలో వరుసగా 21-24 ఆకుల స్థాయి వద్ద, 14-16 ఆకుల స్థాయివద్ద, 24-26 ఆకుల వద్ద చేస్తారు.

# యంత్రాలతో చెరకు కోత ఎంతో మేలు.!



యంత్రాలతో చెరకు నరికించటానికి అనువుగా నాట్లు వేయడం చాలా ముఖ్యం. గతంలోలాగా చెరకు నరికే కూలీలు లభ్యం కావటం లేదు. రైతుకు ఏడాది పాటు చెరకు పెంచడం ఇబ్బందిగా ఉండటం లేదు కానీ, పండించిన చెరకును నరికించి, ఫ్యాక్టరీకి తరలించటం కష్టంగా మారింది. తెలుగు రాష్ట్రాల్లో టన్నుకు రూ. 600 లు చెల్లించినా కూలీలు లభించని సందర్భాలు నెలకొన్నాయి. చివరికి పండించిన చెరకును తగలబెట్టి నరికించి, ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారు. కూలీల కొరత చెరకు పెంచటానికి అదనపు ఖర్చుకు రైతు వెనకాడటం లేదు కాని, నరి కించి ఫ్యాక్టరీకి తరలించడానికి అనేక అవస్థలు పడాల్సివస్తుంది. దీంతో చెర కుసాగు పట్ల విముఖత కలుగుతోంది. కొందరు రైతులు చెరకు సాగుకు స్వస్తి పలుకుతున్నారు. అందుకు కారణం చెరకు నరికి, ఫ్యాక్టరీలకు తరలించే కూలీలు లభ్యం కాకపోవటమే. ఫలితంగా చెరుకుసాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గి, చెరకు ఉత్పత్తి తగ్గిపోతుంది. క్రషింగ్కు అవసరమైన చెరకు లభ్యంకాక నిర్ణీత వ్యవధి వరకు ఫ్యాక్టరీలు కూడా క్రషింగ్ చేయడంలేదు. కొన్ని ఫ్యాక్ట రీలు పూర్తిగా మూతపడుతున్నాయి.

చెరకు సాగువల్ల లాభపడేది రైతు ఒక్కడే కాదు. క్రషింగ్ జరిపిన ఫ్యాక్టరీ, ప్రభుత్వాలు కూడా లాభపడతాయి. అలాంటి చెరకు విస్తీర్ణం రోజు రోజుకు తగ్గటం వల్ల, ఫ్యాక్టరీలకు, ప్రభుత్వా లకూ నష్టమే. రైతు చెరకును వదిలేసి మరో పంట పండించుకోగలడు. ఫ్యాక్టరీ చెరుకు లేకుంటే మూత పడడం తప్ప మరో పంటను క్రషింగ్ చేసే అవకాశం ఉండదు. అలాగే చెరకు ద్వారా లభించే ఆదాయం మరే పంటతో ప్రభుత్వానికి సమకూరదు. ఇన్ని విధాలా నష్టపరుస్తున్న చెరకు నరికే కూలీలకు ప్రత్యామ్నాయం చెరకు నరికే యంత్రాలే. వాటిని ప్రోత్సహించటం చాలా అవసరం. యంత్రాలతో అనేక లాభాలు: యంత్రాలతో చెరకు నరికించడం వల్ల రైతుకు ఎన్నో లాభాలున్నాయి. మనుషులతో చెరుకు నరికించడం ఆలస్యంగా జరిగే ప్రక్రియ. 40 టన్నుల చెరకును మనుషులతో నరికించాలంటే 50 నుంచి 60 మంది అవసరమవు తారు. అంతమందిని ఒకేసారి సమకూర్చటం సాధ్యం కాదు. రైతులు 10 నుంచి 15 మంది కూలీలను సమకూర్చుకొని చెరకు నరికించి లారీలతో ఫ్యాక్ట రీకి తరలిస్తున్నారు. ఒకరిద్దరు నరికిన చెరుకును బండ్లతో ఫ్యాక్టరీకి తరలిం చినా, ఎక్కువమందితో నరికించి లారీలతో ఫ్యాక్టరీలకు తరలించినా, నరికిం చిన చెరకు కనీసం రెండు రోజుల తర్వాత గాని ఫ్యాక్టరీకి చేరదు. ఈ రెండు రోజులు చెరకు ఆరిపోవటం వల్ల బరువు తగ్గి, రసనాణ్యత క్షీణించి, పంచ దారి దిగుబడి శాతం తగ్గుతుంది. ఇలాంటి తరుగుదల రైతుకు, ఫ్యాక్టరీకి కూడా నష్టమే.యంత్రాలతో చెరుకు నరికించటం వల్ల ఈ తరుగుదలేవీ ఉండవు. నరి కించిన చెరకు రెండు లేదా మూడు గంటల వ్యవధిలో ఫ్యాక్టరీకి చేరుతుంది. ఎకరంలోని చెరకు నరకటానికి సుమారుగా మూడు గంటలు పడుతుంది. ఒక చిన్నపాటి యంత్రం ఒక రోజులో 10 నుంచి 15 ఎకరాల్లోని చెరుకును నరికించి, ఫ్యాక్టరీకి తరలించే వీలుంది. యంత్రాలకు అనుబంధంగా ట్రాలీలుం టాయి. అవి నరికిన చెరకు ముక్కలను అందుబాటులో ఉన్న లారీలకు చేర్చు తాయి. రైతుకు శ్రమ తగ్గుతుంది. పని త్వరగా పూర్తవుతుంది. చెరుకు దవ్వ, పండిన, ఎండిన చెరుకు కూడా ఫ్యాక్టరీకి తరలిపోయి కొద్దో గొప్పో అదనపు తూకం రావటానికి వీలుంది. యంత్రాలతో చెరకు నరికించటం వల్ల మరో లాభం కూడా రైతు కుంది. కూలీలతో చెరకు నరికించిన తర్వాత ప్రతి ఎకరంలోను 4 నుంచి 5 టన్నుల వరకు ఎండాకు పొలంలో మిగిలిపోతుంది. దాన్ని కాల్చి వేయటం మినహా రైతుకు మరో దారిలేదు. యంత్రాలతో నరికించిన పుడు ఎండాకు రెండంగుళాలు ముక్కలుగా నరకబడుతుంది.

# పెరటికోళ్ల పెంపకం.!




పెరట్లో సాధారణంగా నాటు కోళ్లను పెంచుకుంటారు. నాటుకోళ్లలో ఉత్పాదక శక్తి తక్కువ. పుంజులు 2.5-3.5కి, పెట్టలు 1.5 -1.8 కి. వరకు బరువు పెరుగుతాయి. సాలిన పెట్టలు 40-50 గుడ్లను మాత్రమే పెడతాయి. వీటిలో పొదిగే లక్షణం ఎక్కువ. కొక్కెర, మాశుచి వ్యాధులు సోకినప్పుడు 40-60 శాతం దాకా చనిపోతాయి. ఇంటి పరిసరాల్లోని, వంటింట్లోని ఆహార పదార్థాల్ని తిని పెరుగుతాయి గనుక వీటి మాంసం, గుడ్లలో ఎలాంటి పురుగు మందుల అవశేషాలు ఉండవు. అందుకే వీటికి డిమాండ్ పెరుగుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని నాటుకోళ్లను సంకరపరిచి పెరట్లో లాభసాటిగా పెంచుకునే కోళ్ల రకాలను అభివృద్ధి చేశారు.

రాజశ్రీ:- పశువైద్య కళాశాల తిరుపతి, రాజేంద్రనగర్ లో లభిస్తాయి. 160 రోజుల నుంచి గుడ్లు పెట్టడం మొదలెట్టి సాలిన 180 గుడ్లు పెడతాయి. గుడ్లు బరువు 53 గ్రా.

వనరాజు,గ్రామప్రియ, కృషిబ్రో:- ఈ మూడు రకాలు కోళ్లు హైదరాబాద్ లోని కోళ్ల ప్రాజెక్టులో లభిస్తాయి. వనరాజు కోళ్లు 130-150 రోజుల నుంచి గుడ్లు పెట్టడం మొదలెట్టి సాలిన 140-150 గుడ్లు పెడతాయి. గుడ్లు 55-63 గ్రా బరువుంటుంది. గ్రామప్రియ కోళ్లు 150 రోజుల వయసు నుంచి మొదలెట్టి సాలిన 160-180 గుడ్లు పెడతాయి. కృషిబ్రో రకం పెరట్లో పెంచటానికి అనువైన బ్రాయిలర్ కోడి రకం.గిరిరాజు, స్వర్ణధార:- ఈ రెండు రకాల కోళ్లు కె. వి. ఎ., ఎఫ్. ఎస్. ఓ, బెంగళూర్ వారి వద్ద లభిస్తాయి. 150 రోజుల వయసు నుంచి గుడ్లు పెట్టడం ప్రారంభించ సాలీన గిరిరాజు రకం 160-170 స్వర్ణధార రకం 180-190 గుడ్లు పెడతాయి. ఇజత్ నగర్ లోని సెంట్రల్ ఏవియేషన్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారు క్వారినిర్ బిక్, క్వారిశ్యాము, హిట్ క్వారి కోళ్ల రకాలను అభివృద్ధి చేశారు.అభివృద్ధి చేసిన పెరటికోళ్లు ఎక్కువ బరువు తుగతాయి. ఆకర్షణియంగా ఉంటాయి. గుడ్లు ఉత్పత్తి, వ్యాధి నిరోధికశక్తి ఎక్కువ. సాలిన 160-180 గుడ్లు పెడతాయి. 3.5 నుంచి 4.5కిలోల బరువు తుగతాయి. ఐదు, ఐదున్నర మాసాల వయసు నుంచి గుడ్లు పెట్టడం ప్రారంభిస్తాయి. ఈ కోళ్లు గుడ్లను పొదగలేవు గనుక దేశీయ కోళ్లతో లేదా ఇంక్యూబేటర్ తో పొదిగించాలి. వ్యాధులు:- ఆరుబయట తిరిగే కోళ్లలో అంతర పరాన్నజీవుల నివారణకు ప్రతి 2 నెలలకోసారి డీవార్మింగ్ మందులు వాడాలి. ఒక రోజు వయసు కోడిపిల్లకు మెరెక్స్ టీకా, 7 వ రోజు ఆర్. డి. టీకాను వేయాలి. ప్రతికోడికి 3-4 గ్రా. చొప్పున సున్నపురాయి పొడి లేదా అల్చిప్పల పొడి అందిస్తే తగినంత కాల్షియం లభించడంతో తోలు గుడ్లు పెట్టావు. పేలు నివారణకు బుటాక్స్ మందునీళ్లు షెడ్లో పెట్టాలి.


# పసుపు రంగు మిర్చి



హైదరాబాద్, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ): పచ్చిమిర్చి ఆకుపచ్చ రంగులో, ఎండుమిర్చి ఎరుపు రంగులో ఉండటం చూశాం. కానీ, పసుపు రంగులో ఎండు మిరపను చూశారా? ఖమ్మం జిల్లా తిప్పారెడ్డిగూడేనికి చెందిన ఉపేందర్ పసుపు రంగు మిర్చిని సాగు చేస్తున్నాడు.ఎకరంలో సాగుచేయగా 18 క్వింటాళ్ల దిగుబడి వచ్చినట్టు ఆ రైతు తెలిపాడు. ఔషధ గుణా లు ఉన్న ఈ మిర్చి కొనుగోలుకు వ్యాపారులు పోటీ పడుతుండటంతో క్వింటా రూ.70 వేలు పలుకుతున్నది.నిరుడు అక్టోబర్, నవంబర్లో పసుపురంగు మిర్చి ధర క్వింటాకు రూ.1.25 లక్షలు పలికినట్టు రైతు ఉపేందర్ తెలిపారు. తన పంటను ఇప్పు డు విక్రయించకుండా అధిక ధర కోసం కోల్డ్ స్టోరేజీలో నిల్వ ఉంచినట్టు చెప్పాడు. పసుపురంగు మిర్చి సాగుకు ఇతర ప్రాంతాల రైతులు ఆసక్తి చూపుతున్నారు.

## ఉసిరి పొడి.. సరికొత్త రాబడి..

## అధునాతన టెక్నాలజీని ఆవిష్కరించిన సీఎఫ్టీఆర్ఐ



సహజ ఆహార ఉత్పత్తులకు ఇటీవల కాలంలో విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. దీంతో ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీని శాస్త్రీయంగా అభివృద్ధి చేసేందుకు హైదరాబాద్ కేంద్రంగా కృషి చేస్తున్న సెంట్రల్ ఫుడ్ టెక్నోలాజికల్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సీఎఫ్టీఆర్ఐ).. తాజాగా ఉసిరికాయల పొడిని ఆధునిక విధానంలో తయారు చేసేందుకు సరికొత్త టెక్నాలజీని ఆవిష్కరించింది. స్వయం ఉపాధి సంఘాలతోపాటు యువ పారిశ్రామికవేత్తలకు సరికొత్త ఉపాధి అవకాశం లభిస్తుందని సీఎఫ్టీఆర్ఐ వర్గాలు పేర్కొన్నాయి.

ఆధునిక పద్ధతిలో ఉసిరిపొడి తయారీ

ఉసిరికాయలను కొనేముందు క్వాలిటీని చెక్ చేసుకొంటారు.

70-80 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్న వేడి నీటిలో శుభ్రం చేస్తారు.

8-10 గంటలపాటు 40-50 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండే ప్రత్యేక క్యాబినెట్ డ్రైయ్యర్స్‌ను వినియోగించి ఎండబెడతారు.

ఇలా ఎండిన కాయలను పొడిగా మారుస్తారు.

అంతర్జాతీయ ఫుడ్ ప్రాసెసింగ్ నిబంధనల ప్రకారం తయారు చేసే ఈ పొడిని ఎగుమతి చేసుకోవచ్చు.

## ఎడిటోరియల్

# వాస్తవాలు తెలుసుకోని 'పటేల్ వారసులు'

"నేను కశ్మీర్‌కు చేయగలిగింది చేశాను. కశ్మీరుకు సంబంధించి విధానపరమైన అభిప్రాయ భేదాలు మీకూ నాకూ లేవు. అయినా దురదృష్టవశాత్తూ మనకింద ఉన్నవారు మీకూ నాకూ మధ్య పెద్ద అగాధాలు ఉన్నాయని భావిస్తున్నారు" (సర్దార్ పటేల్ నెహ్రూకు రాసిన ఉత్తరం. అక్టోబర్ 8, 1947 నేషనల ట్రస్ట్ (2010) పుస్తకం నుంచి) పండిట్ నెహ్రూ నాటి దేశ రాజకీయాలనే కాదు, ప్రపంచ రాజకీయాలనే శాసించారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మరణించినప్పుడు అటల్ బిహారీ వాజ్‌పేయి అర్పించిన నివాళి ఈ విధంగా ఉంది

"ఒక కల విచలితమైంది. ఒక పాట మూగబోయింది. ఒక జ్వాల అనంతంలో కలిసిపోయింది. భయం, ఆకలీ లేని ఒక ప్రపంచపు కల అది. ఇటు గీతా సారాన్ని ప్రతిధ్వనించే గీతం అది. అటు రోజా పువ్వు వెదజల్లే పరిమళం అది. ఎదురైన ప్రతి చీకటితో పోరాడుతూ, వెలుగు లీనుతూ, ప్రతి రాత్రీ మేల్కొని మండుతూ ఉన్న దీపం అది. మాకు దారి చూపుతూనే ఒకనాటి ఉదయం నిర్వాణం చెందింది. మరణం తప్పదు. భౌతిక శరీరం తాత్కాలికం. ఆ బంగరు శరీరం నిన్న గంధపు చెక్కల మధ్య మాయమైంది. కానీ, ఆ మృత్యువు ఎందుకంత తొందరపడిందీ? స్నేహితులంతా నిద్రలో ఉన్నప్పుడు, పహారా కాస్తున్న వారు ఒకింత మగతగా ఉన్నప్పుడు జీవితంలో మాకు ఎంతో విలువైన ఆ బహుమతిని నిర్దాక్షిణ్యంగా లాక్కుపోయిందే? భరతమాత విషాదంలో మునిగిపోయి ఉంది. తన ముద్దుల బిడ్డను, ప్రియతమ రాకుమారుణ్ణి ఆమె ఈ రోజు కోల్పోయింది. తన అనుచరుణ్ణి, తన సహచరుణ్ణి కోల్పోయానని.. మానవత్వం ఈ రోజు ఖిన్న వదనంతో ఉంది. తన పరిరక్షకుడు ఇక లేడని.. శాంతి ఈ రోజు సహనం కోల్పోయింది.అణగారిన బతుకులకు అండ లేకుండా పోయింది.

సామాన్యుడి కళ్లలో వెలుగులు ఆరిపోయాయి. తెరపడిపోయింది. ప్రపంచ రంగ స్థలం మీది నుంచి ముఖ్యమైన నటుడు తన చివరి పాత్ర పోషించి, ప్రేక్షకుల ముందు సెలవు తీసుకుని నిష్క్రమించాడు". అటల్ బిహారీ వాజ్‌పేయి స్వయంగా కవి. భావోద్వేగంలో ఆయన చెప్పిన ఈ మాటలు కేవలం ఆనవాయితీగా చెప్పిన పొడి మాటలు కావు. గుండె లోతుల్లోంచి తన్నుకుని వచ్చినవని తెలుస్తూనే ఉంది. పార్టీలు వేరైనా, రాజకీయంగా భేదాభిప్రాయాలున్నా ఒక మహా మనిషి కనుమరుగైనప్పుడు ఆయన వ్యక్తిత్వాన్ని నిజాయితీగా వ్యక్తీకరించాలి. ఆ పనిని బిజెపి అగ్రనేత వాజ్‌పేయి చేశారు. నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు వాజ్‌పేయి విమర్శను ఆహ్వానించి ప్రోత్సహించారు. ఇందిరా గాంధీ తర్వాత వేర్వేరు వ్యక్తులు ప్రధానులయ్యారు. పార్లమెంటు హౌస్‌లో ఎవరో నెహ్రూ చిత్రపటాన్ని తొలగించారు. అది గమనించిన వాజ్‌పేయి కలత చెందారు. ఏదిఏమైనా, దేశ తొలి ప్రధానిగా ఆయనకు ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వాల్సిందేనని గొడవ చేసి మళ్లీ నెహ్రూ చిత్రపటాన్ని అక్కడ యధావిధిగా ఏర్పాటు చేయించారు. ప్రధానిగా వాజ్‌పేయి పార్లమెంటులో చేసిన ఒక ఉపన్యాసంలో ఆయనే స్వయంగా ఈ విషయం తెలియజేశారు. అందుకే రాజకీయాల్లో ఉన్నవారంతా రాజకీయ నీతిజ్ఞులుకారు. నేటి వాజ్‌పేయి వారసులు ఎక్కడ ఏ స్థాయిలో ఉన్నారో ఆలోచించుకోవాలి!భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మీద ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి నేతలు తమ అక్కసు అన్నివిధాలా వెళ్లగక్కుతున్నారు. "ఈ దేశానికి తొలి ప్రధాని నెహ్రూ బదులుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ అయి ఉంటే కశ్మీర్ పరిస్థితి, దేశ పరిస్థితి వేరుగా ఉండేదని, కశ్మీరులో కొంత భాగం పాకిస్తాన్ ఆధీనంలో ఉండేది కాదనీ లోక్‌సభలో స్వయంగా నేటి ప్రధాని మోడీ ప్రకటించారు. భారత తొలి హోమ్ మంత్రి సర్దార్ పటేల్‌కు తామే నిజమైన వారసులమని ప్రతి చోట ప్రకటించకుంటున్నారు. పదవులున్నాయి, నోటికి పెదవులున్నాయి కదా అని తోచిందల్లా మాట్లాడితే దేశ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. ఇంతో అంతో చరిత్ర, భూగోళం, సైన్సు, ప్రపంచ జ్ఞానం పెంచకుని, ఇంగిత జ్ఞానంతో ఆలోచిస్తున్న సామాన్యుల సంఖ్య పెరిగింది. వారు అన్నీ విశ్లేషించుకుంటున్నారు.ఎవరైనా సరే, ఆ కాలానికి, ఆ సమయానికి, ఆ సందర్భానికి తగిన నిర్ణయాలు మాత్రమే తీసుకుంటారు. జనానికి, దేశానికి మేలు చేసిన వారు చరిత్రలో నిలబతారు. కీడు చేసిన వారు చరిత్రహీనులవుతారు. స్వాతం త్ర్యం లభించిన నాటికి దేశంలో నెహ్రూ స్థాయి ఏమిటీ? వల్లభాయ్ పటేల్ స్థాయి ఏమిటీ? అనేది కొన్ని పాత ఉత్తరాల వల్ల తెలుసుకోవచ్చు. వాజ్‌పేయి శ్రద్ధాంజలితో కొంత అర్థమవుతోంది కదా? దేశానికి స్వాతంత్ర్యం చేజిక్కే నాటికి జవహర్ లాల్ నెహ్రూ తిరుగులేని అగ్ర నాయకుడు. ఆయన దార్శనికుడు గనక, దేశ అవసరాలకు కావాల్సిన ప్రాజెక్టుల విషయంలో, వైజ్ఞానిక పరిశోధనా శాలల స్థాపన విషయంలో, వైజ్ఞానికుల్ని ప్రోత్సహించిన విషయంలో, ప్రభుత్వ విధానాలపై విమర్శల్ని ఆహ్వానించిన విషయంలో, లలిత కళల్ని, బాలల అవసరాల్ని గుర్తించిన విషయంలో ఆయనకు ఆయనే సాటి పద్నాలుగేళ్లు జైల్లో మగ్గినా, భార్య చనిపోయి ఒంటరివాడైనా, మొక్కవోని దీక్షతో తనను తాను దేశానికి అర్పించుకున్న ధీశాలి. ఇప్పటి బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంస్థలు పని గట్టుకుని నెహ్రూ కృషిని, నిర్ణయాల్ని తక్కువ చేసి మాట్లాడటం వారి సంస్కార హీనతను తెలియజేస్తుంది .

# చచ్చేటంత అభిమానం దేనికి?



వినోదాన్ని విషాదంగా మారుస్తున్న సంఘటనలు దేశంలో తరచూ జరగడం ఇప్పుడు మనం చూస్తున్నాం. ముఖ్యంగా ప్రజలకు వినోదాన్ని అందించే సినిమా, క్రికెట్ రంగాలకు చెందిన నటులకోసం, క్రీడాకారులకోసం ప్రాణాలు పోగొట్టుకునే స్థితికి చేరుకుంటున్నారు అభిమానులు. ఇప్పుడు మతం, రాజకీయాలు, సినిమా, క్రికెట్.. ఈ నాలుగింటి చుట్టే ప్రపంచం తిరుగుతున్నట్టుగా కనిపిస్తుంది మనకు. జరుగుతున్న సంఘటనలు చూస్తే మితిమీరిన అభిమానం కారణంగా మతసంబంధమైన సభలు, రాజకీయ సభలు, సినిమా ఈవెంట్లు, క్రికెట్ మ్యాచ్‌ల కోసం జమగూడే ప్రజలు ప్రమాదాలకు గురికావడం, విలువైన ప్రాణాలు కోల్పోవడం, ఉజ్వల భవిష్యత్తును అర్థంతరంగా ముగింప చేసుకోవడమే కాకుండా కుటుంబాలకు తీవ్ర దుఃఖాన్ని మిగులుస్తున్నారు.మూడు రోజుల క్రితం బెంగళూరులో చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాట సంఘటన చూసిన తర్వాత వీటిని అరికట్టవలసింది ఎవరు? జాగ్రత్తలు తీసుకోవాల్సింది ఎవరు? పదేపదే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నా ముందు జాగ్రత్త చర్యలు లేకపోవడానికి కారకులెవరు? అన్న అంశాలమీద తీవ్రమైన చర్చ జరుగుతున్నది. ఈ సంవత్సరం ఆరంభంలోనే ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమం కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట ఘటనలో అధికారికంగా మృతుల సంఖ్య 30గానే ప్రకటించినా ఇంకా చాలామంది చనిపోయి ఉంటారని పరిశీలకులు, మీడియా చెప్తున్న విషయం. కోట్లమంది పాల్గొనే ఇటువంటి కార్యక్రమంలో 30 మంది చనిపోతే విశేషమేముందని ఎవరైనా వాదించవచ్చు. కానీ, ఎవరూ అసహజ మరణానికి గురికాకూడదన్న స్పృహ లేనివారే అలా మాట్లాడతారు.ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో గతంలో కూడా మనం తొక్కిసలాటలు, మరణాలకు సంబంధించిన వార్తలు విన్నాం. పదేళ్లక్రితం గోదావరి పుష్కరాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి రాష్ట్ర అధినేత ప్రచారంకోసం చేసిన ఆర్భాటం కారణంగా జరిగిన తొక్కిసలాటలో దాదాపు 30 మంది మరణించిన విషయం తెలిసిందే. రాజకీయ సభల్లోనూ జాగ్రత్తలు తీసుకోని కారణంగా జరిగిన విషాదాలు అనేకం.పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో 2024 ఎన్నికలకు ముందు అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ అధినేత నెల్లూరు జిల్లాలోని కందుకూరు అనే చోట తన సభకు వచ్చిన జనం అధిక సంఖ్యలో కనిపించడం కోసం చేసుకున్న ఏర్పాట్ల కారణంగా జరిగిన తొక్కిసలాటలో ఎనిమిదిమంది మరణించారు. తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనం చేసుకుని ముక్తి పొందాలనుకున్న భక్తులు టికెట్ల కోసం ఏర్పాటైన క్యూలో నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు చనిపోయారు. తాజాగా ఇంకా మన జ్ఞాపకాల్లోంచి తొలగిపోని సినిమా సంఘటన హైదరాబాద్‌లో జరిగింది. ఓ ప్రముఖ నటుడు తన సినిమా ప్రీమియర్ షోకు వెళ్తే, ఆయనను చూడడానికి ఎగబడిన అభిమానుల మధ్య జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ మృతి చెందడం, మరొక బాలుడు గాయాలపాలై నెలల తరబడి స్పృహ లేకుండా ఆసుపత్రిలో పడి ఉండడం చూశాం. ఇప్పుడు ఐపిఎల్ విజేతలైన బెంగళూరు రాయల్ చాలెంజర్స్ ఆటగాళ్ళను అభినందించడం కోసం బెంగళూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది చనిపోయారు. 11 మంది ఆడే క్రికెట్ ఆట ఓ 11మంది ప్రాణాలు తీయడానికి దారి తీసింది.మత సంబంధమైన కార్యక్రమాల్లో గాని, రాజకీయ సభల్లో గాని, సినిమా ఫంక్షన్లలో గాని, క్రికెట్ స్టార్లను చూడడానికి ఎగబడిన జనసందోహంలో గానీ ప్రాణాలు కోల్పోతున్నవాళ్ళు ఎవరు? వాళ్ళను ఆయా సందర్భాలకు తగిన పేర్లతో పిలుచుకుంటాం. మత సంబంధమయిన కార్యక్రమాలలో పాల్గొంటే భక్తులని, రాజకీయ సభలయితే కార్యకర్తలు, ప్రజలు అని, సినిమా ఫంక్షన్లయితే ప్రేక్షక దేవుళ్ళు, క్రికెట్ ఆట చూడటానికి వెళితే క్రీడాభిమానులు అని. అయితే మొత్తంగా వీళ్లంతా మనుషులు. చదువుకుని పైకి రావలసిన వాళ్ళు, తమ కుటుంబాలకు ఆధారంగా ఉండవలసిన వాళ్ళు, ఎన్నో బాధ్యతలు మోస్తున్నవాళ్ళు అయి ఉంటారు.ఎందుకు ఇది రోజురోజుకు ఇలా పెరుగుతున్నది? వ్యక్తులు, వ్యవస్థ దీనిగురించి ఆలోచించి బెంగళూరు సంఘటన తర్వాత మరొక్క మనిషి కూడా ఇలా అసహజ మరణానికి గురికాకుండా చూడాల్సిన అవసరం ఉన్నది. బెంగళూరు విషాదంలో మరణించినవారిలో 13 ఏళ్ల బాలిక తప్ప అంతా 19 నుంచి 23 ఏళ్ల మధ్య వయసు వాళ్లే. ఒక్కరు మాత్రమే 35 సంవత్సరాల వ్యక్తి. వీరంతా తమ కుటుంబాలకు విషాదం మిగిల్చి తరలిపోయారు. వీరంతా నిరుపేద కుటుంబాలకు చెందినవాళ్లే. రోజు కూలి చేసుకునే, పానీ పూరి అమ్ముకొని జీవించే, కష్టం చేసుకుని బతికే తమ తల్లిదండ్రులకు మంచి జీవితం ఇవ్వడం కోసం ఉన్నత చదువులు చదువుకుంటున్నవాళ్లు. ఇప్పుడా కుటుంబాలకు దిక్కెవరు?

పోనీ, అదేమీ భారతజట్టు ప్రపంచ కప్ గెలుచుకొచ్చిన సందర్భం కాదు. అది ప్రజలకు ఉచితంగా వినోదాన్ని అందించే క్రీడగా కూడా లేదు. అదొక వ్యాపారం. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు అనే ఒక ఫ్రాంచైజీ టీం.డబ్బుగలవారు ఇటువంటి టీంలను కొనుక్కుని ఆడించి మరింత డబ్బు, పలుకుబడి సంపాదించుకునే ఆట. ఆ జట్టు బెంగళూరు తరఫున ఆడి గెలిచింది కాబట్టి బెంగళూరులో సంబరాలు చేసుకున్నారు అనుకోవచ్చు. జట్టు గెలిచిన రోజు రాత్రి హైదరాబాద్ నగరంలో సచివాలయం ఎదుట నెక్లెస్ రోడ్‌లో జరిగిన ఉన్మాద ప్రదర్శనను ఎలా చూడాలి? ఇది దురభిమానానికి పరాకాష్ఠ. అక్కడ మెట్రో రైల్ బ్రిడ్జి కింద క్రికెట్ అభిమానులు బాణాసంచా కాల్చి జనం మీదకు తిప్పుతూ తమ ఉన్మాదాన్ని ప్రదర్శించారు. ఆ గెలిచింది హైదరాబాద్ జట్టు కాదు, అందులో ఒక్క హైదరాబాద్ ఆటగాడైనా లేడు. అటువంటప్పుడు హైదరాబాద్‌లో ఎందుకీ ఉన్మాద ప్రదర్శన? క్రికెట్ అనే క్రీడకు అభిమానులు ఎక్కడైనా ఉంటారు. ఇది ప్రపంచ స్థాయి క్రీడ అనుకుంటే దానిపట్ల రోజురోజుకూ పెరుగుతున్న దురభిమానం ఉన్మాదస్థాయికి చేరుకోవడం చూస్తున్నాం.బెంగళూరు సంఘటననే తీసుకుంటే విజయోత్సవం ఏర్పాటుచేసిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు యాజమాన్యం, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ మాత్రమే ఈ దుర్ఘటనకు బాధ్యత వహించాలా? రాష్ట్ర ప్రభుత్వానికి, దాని అధీనంలో పనిచేసే పోలీసు వ్యవస్థకు ఏం సంబంధం లేదా? నిర్వాహకులు పోలీసుల నుంచి అనుమతి తీసుకున్నా, తీసుకోకపోయినా ఆ కార్యక్రమం జరగబోతున్నట్టుగా ముందుగానే ప్రకటించి ఉన్నారు. అంతేకాకుండా ఉచిత ప్రవేశం అనే ప్రచారం కూడా జరిగిన కారణంగా అభిమానులు పెద్దసంఖ్యలో గుమికూడబోతున్నారని పోలీస్ శాఖ ఊహించకపోవడం, కట్టుదిట్టమైన చర్యల కోసం తగిన బలగాలను అక్కడ మోహరించకపోవడం కచ్చితంగా పోలీస్ శాఖ వైఫల్యం కిందకే వస్తుంది. ఇటువంటి సంఘటనలు మామూలే అన్నట్టుగా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు గతంలో ఇంకెక్కడో తమ వైరిపక్షాలు అధికారంలో ఉన్నచోట జరిగిన సంఘటనలను ఉదహరించడం సబబు కాదు.నికి సంబంధించి హైదరాబాదులో ఆ రాత్రి జరిగిన సంఘటన మీద నగర కొత్వాల్ సివి ఆనంద్ చేసిన ఒక ట్వీట్‌కు స్పందిస్తూ ఒక పౌరుడు ఇలా ముందు సమాచారం లేకుండా వీధిలోకి వచ్చి జనానికి ఇబ్బంది కలిగించే మూకలను వీడియోలలో గుర్తించి వారి మీద సంబంధిత సెక్షన్లకింద కేసులు నమోదు చేయవచ్చునని సూచించారు. క్రికెట్ అభిమానులే కాదు, వివిధ సందర్భాల్లో ఇలా వేళ కాని వేళలో, ఎటువంటి భద్రతా చర్యలకు అవకాశం లేని విధంగా జనానికి ఇబ్బందులు కలిగించే వారి మీద కనీస చర్యలు ఉంటే తప్ప ఇటువంటి వారి కట్టడం సాధ్యం కాదు. పరిపాలన వ్యవస్థ.. ముఖ్యంగా పోలీస్ శాఖ ఈ దిశగా ఆలోచన చేస్తే భవిష్యత్తులో మరిన్ని సంఘటనలు జరగకుండా, మరికొంతమంది అమాయకంగా ప్రాణాలు పోగొట్టుకోకుండా చూసినవాళ్ళు అవుతారు.భక్తులు, అభిమానులు, కార్యకర్తలు కూడా సీరియస్‌గా ఆలోచించాల్సిన విషయం ఒకటి ఉంది. నాయకులు, మతగురువులు, సినిమాస్టార్లు, క్రికెట్ హీరోలు బాగానే ఉంటారు, హద్దులు మీరిన అభిమానం ప్రదర్శించడంవల్ల వ్యక్తిగతంగా నష్టపోయేది అభిమానులే. హైదరాబాదులోని సంధ్యా థియేటర్ దగ్గర జరిగిన సంఘటన తదనంతర పరిణామాలు ఇందుకు మంచి ఉదాహరణ. ఆనాటి తొక్కిసలాటకు కారణం అయిన నటుడిమీద పోలీసులు కేసు పెట్టి ఒకటి రెండు రోజులు హడావిడి చేసినా ఆ తర్వాత అందరూ ఆ విషయాన్ని మర్చిపోయారు. అంతేకాదు, అదే పోలీసు వ్యవస్థ మీద అజమాయిషీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సినిమా అవార్డుల కమిటీ ఆ నటుడిని అదే సినిమాకు ఉత్తమ నటుడి అవార్డుకు ఎంపిక చేసింది. ప్రాణం పోగొట్టుకున్నది అభిమాని, అవార్డు గెలుచుకున్నది అందుకు కారకుడైన నటుడు. ఇదీ పరిస్థితి.

# బెడిసికొట్టిన స్నేహబంధం



స్వచ్ఛమైన ప్రేమానురాగాలు, అభిమానం, ఆప్యాయతలే స్నేహానికి పెట్టుబడులు. అది కాదని, పరస్పర స్వార్థ ప్రయోజనాలను ఆశించి చేసే స్నేహబంధం మూణ్నాళ్ల ముచ్చటగానే మిగులుతుంది. ఇందుకు డొనాల్డ్ ట్రంప్ - ఎలాన్ మస్క్‌లను ఉదాహరణగా చెప్పుకోవచ్చు. నిన్నటివరకూ చెట్టాపట్టాలేసుకుని తిరిగిన ఈ స్నేహితులు ఇప్పుడు ఉప్పూనిప్పూలా మారి, ఒకరిపై ఒకరు బహిరంగంగా ఆరోపణలు గుప్పించుకుంటున్నారు.తన మద్దతు లేకుంటే, ఈసారి ట్రంప్ గెలిచేవారు కాదని మస్క్ అంటే, టెస్లా వ్యాపార విస్తరణకోసం మస్క్ ఒత్తిడి తెచ్చారని, తాను అంగీకరించకపోవడంతో ఇప్పుడు తనతో విభేదిస్తున్నారని ట్రంప్ అంటున్నారు. నిజానికి ఈ ఇద్దరి మధ్య గాఢమైన అనుబంధం ఎప్పుడూ లేదు. ఒకప్పుడు ట్రంప్ పేరు చెబితేనే మస్క్ మండిపడేవారు. అధ్యక్ష పదవికి ట్రంప్ సరిపోరని బాహాటంగానే విమర్శించేవారు. ఇదంతా 2016 నాటిమాట. ఆ తర్వాత ట్రంప్ గెలిచే సూచనలు ఉన్నాయని పసిగట్టిన మస్క్, ఆయనకు దగ్గరయ్యారు. ట్రంప్ గెలిచీ గెలవగానే ఆర్థిక సలహా మండలిలో సభ్యుడిగా మస్క్‌ను నియమించారు. అయితే పారిస్ వాతావరణ ఒప్పందంనుంచి అమెరికా తప్పుకోవాలన్న ట్రంప్ నిర్ణయంతో విభేదించారు. ఈ చర్య అమెరికాకు నష్టం కలిగిస్తుందంటూ ప్రకటించి, పదవినుంచి వైదొలగారు.ఐదేళ్ల తర్వాత మరొకసారి వీరి మధ్య స్నేహబంధం చివుళ్లు వేసింది. ఈసారి కూడా స్వార్థ ప్రయోజనాలే అందుకు కారణమయ్యాయి. టెస్లా కంపెనీ విస్తరణ కోసం మస్క్, ఎన్నికల ప్రచారంలో నిధులకోసం ట్రంప్ దగ్గరయ్యారు. ప్రసిద్ధ శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్‌తో మస్క్‌ను పోలుస్తూ ప్రపంచం గర్వించదగిన మేధావులలో ఆయన ఒకరంటూ అప్పట్లో ట్రంప్ చేసిన వ్యాఖ్యలపట్ల మేధావివర్గం ముక్కున వేలేసుకుంది. ఈసారి కూడా ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే మస్క్‌కు కీలకమైన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) నిర్వహణ బాధ్యతలు అప్పజెప్పారు. ప్రభుత్వ వ్యవస్థలో సమూలమైన మార్పులు చేయడం ద్వారా ఖర్చులు తగ్గించడమే ఈ విభాగం లక్ష్యం. ప్రభుత్వ వ్యయాన్ని 2 లక్షల కోట్ల మేరకు తగ్గిస్తానని శపథం బూనిన మస్క్ గత ఆరు నెలల్లోనే వేలాది ఫెడరల్ ఉద్యోగుల పొట్టగొట్టడమే కాకుండా, ఎన్నో ప్రభుత్వ శాఖలను మూసివేయించారు.అయితే అకస్మాత్తుగా డోజ్ పదవికి ఆయన రాజీనామా చేయడం కలకలం సృష్టించింది. అమెరికా చట్టాల ప్రకారం ఎవరికీ 130 రోజులకుమించి ఈ హోదాను ఇవ్వకూడదు. అందువల్లనే మస్క్ వైదొలగుతున్నట్లు అప్పట్లో ప్రచారం జరిగినా, ట్రంప్‌తో పొసగడం లేదని, అందుకే మస్క్ రాజీనామా చేస్తున్నారని అప్పట్లోనే వార్తలు గుప్పుమన్నాయి. అది నిజమేనని తదనంతర పరిణామాలు రుజువు చేశాయి. ట్రంప్ ఇటీవల పట్టుబట్టి తెచ్చిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్ యాక్ట్' కు నిరసనగా మస్క్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ బిల్లుకు ఇటీవల కాంగ్రెస్ దిగువ సభ ఆమోదం కూడా తెలిపింది. వ్యయ నియంత్రణకోసం డోజ్ పనిచేస్తుండగా, వ్యయాన్ని పెంచే ఈ బిల్లును తీసుకువచ్చినందుకు ఆయన తీవ్రస్థాయిలోనే నిరసన వ్యక్తం చేశారట. తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లని మొండిగా వాదించే ట్రంప్ బిల్లును వెనక్కి తీసుకోవడానికి ససేమిరా అంగీకరించకపోవడంతో ఇద్దరికీ మధ్య చెడింది.దీనిపై మస్క్ బహిరంగంగానే తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఈ బిల్లును ఆమోదించినందుకు కాంగ్రెస్ దిగువ సభ సభ్యుల్ని కూడా తప్పుపట్టారు. 'ఇది చాలా చెడ్డ బిల్లు. అయినా ఓటేశారంటే అది మీకే అవమానం' అంటూ విమర్శించారు. ఈ బిల్లు కారణంగా ద్రవ్యలోటు 2.5 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఓపెన్ ఎఐ అనే కృత్రిమ మేధ సంస్థకు, యుఎఇకి మధ్య ఒప్పందాన్ని మస్క్ నిరసించినా, ట్రంప్ పట్టించుకోకపోవడం కూడా ఇద్దరి మధ్య దూరం పెరిగేందుకు కారణమైంది. ప్రస్తుతం ఈ ఇద్దరూ సోషల్ మీడియా వేదికగా ఆరోపణాస్త్రాలు సంధించుకుంటున్నారు.

ట్రంప్‌తో విభేదించడంతో మస్క్‌కు చెందిన టెస్లా కంపెనీ మార్కెట్ విలువ 152 బిలియన్ డాలర్ల మేరకు తరిగిపోయింది. ఈ ఇద్దరి మధ్య గొడవల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో జోకులు పేలుతున్నాయి. ట్రంప్-మస్క్‌ల మధ్య 'కాల్పుల విరమణ' కు మోడీ ప్రయత్నించాలంటూ పలువురు నెటిజన్లు సరదాగా చేస్తున్న కామెంట్లు కార్యరూపం దాల్చే అవకాశం ఉండకపోవచ్చు. ఎందుకంటే, స్నేహం ముసుగులో స్వార్థ ప్రయోజనాల కోసం పాకులాడే ఈ ఇద్దరు పెద్ద మనుషులు మళ్లీ ఎప్పుడైనా ఒకటికావచ్చు!

# లస్ట్ స్టోరీస్ నికిత బాస్ లేడీ వైబ్స్ వైరల్



లస్ట్ స్టోరీస్ అనగానే కియరా అద్వాణీ, తమన్నా లాంటి అగ్ర నటీమణులే కాదు, నిఖిత దత్తా లాంటి నేటితరం ట్రెండీ నటిని కూడా అభిమానులు వెంటనే గుర్తు పట్టేస్తారు. లస్ట్ స్టోరీస్క, బీర్ సింగ్, ది బిగ్ బుల్, గోల్డ్ వంటి చిత్రాలలో నటించింది నికితా దత్తా నటిగా తనని తాన నిరూపించుకుంది.ఈ భామ అందచందాలు నటనకు ప్రత్యేకించి ఫాలోయింగ్ ఏర్పడింది. సోషల్ మీడియా క్వీన్ గాను నిఖితకు భారీ అనుచరులున్నారు. బికినీలు స్విమ్ సూట్లతో దుమ్ము దులిపేయడం నికిత ప్రత్యేకత. ఇప్పటికే తన సోషల్ మీడియాల్లో ఇలాంటి ఫోటోలకు కొదవేమీ లేదు.షర్ట్ బటన్ తీసేసి.. ఓర చూపులతో తెలుగమ్మాయి నికితా లేటెస్ట్ ఫోటోషూట్ ఇప్పుడు అభిమానుల్లో హాట్ టాపిక్ గా మారింది. ఈసారి మునుపటి కంటే డిఫరెంట్ లుక్, ట్రెండీ బ్యాక్ డ్రాప్ ఫోటోషూట్ తో అభిమానుల ముందుకు వచ్చింది. నికిత బ్లేజర్ లో బాస్ లుక్ వైబ్స్ తో మెరిపించింది. నిఖిత హాట్ ఫోటోషూట్ ప్రస్తుతం వెబ్ ని షేక్ చేస్తోంది. ఈ ఫోటోలను చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు. హాట్‌నెస్ ఓవర్ లోడెడ్ అని ఒక అభిమాని వ్యాఖ్యానించగా.. ఫైర్ ఈమోజీలను కొందరు షేర్ చేసారు.

అందాల విందులో హద్దులు చెరిపేసిన జూ.ఐశ్వర్యరాయ్ కెరీర్ మ్యాటర్ కి వస్తే.. నిఖిత చివరిగా రాకెట్ గ్యాంగ్ చిత్రంలో తానియాగా కనిపించింది. మ్యూజికల్ సూపర్‌నేచురల్ కామెడీ డ్రామా చిత్రమిది. ఈ చిత్రంలో అమర్‌బీర్‌గా ఆదిత్య సీల్– జాసన్ థామ్ నటించారు. ఈ చిత్రంలో రణబీర్ కపూర్ హర్ బచ్చా హై రాకెట్ పాటలో ప్రత్యేక పాత్రలో (ఏంజెల్‌గా) కనిపించాడు. నీరజ్ పాండే రూపొందించిన ఖాకీ: ది బీహార్ చాప్టర్ వెబ్ సిరీస్‌లో కూడా నికితా కనిపించింది. ఇందులో కరణ్ టాకర్ (ఐపీఎస్ అమిత్ లోధాగా) ప్రధాన పాత్రలో నటించారు. క్రైమ్ థ్రిల్లర్ సిరీస్‌లో నిఖిత అమిత్ భార్య తనూ లోధా పాత్రను పోషించింది.

# స్పైసీ లుక్‌లో రకుల్ జిగేల్



టాలీవుడ్ మోస్ట్ బ్యూటిఫుల్ హీరోయిన్ లలో రకుల్ ప్రీత్ సింగ్ ఒకరు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినప్పుడు చాలా ముద్దుగా ఉన్న రకుల్ ఆ తర్వాత జిమ్, వర్కౌట్స్, ఫిట్నెస్ మీద ఫోకస్ పెట్టి చాలా సన్నపడింది. అలా సన్నపడిన తర్వాత ఒకప్పటి రకుల్ ని మిస్ అయ్యాం అని చాలా మంది ఫీలయ్యారు. అయితే, ఇప్పుడు మళ్లీ పాత రకుల్ ని చూసిన ఫీల్ కలిగింది. రకుల్ తన అందంతో అభిమాను లను మెస్మరైజ్ చేయడంలో ఎప్పుడూ ముందుంటుంది. సోషల్ మీడియాలోనూ చాలా చురుకుగా ఉంటుంది. తాజాగా రెండు కలర్ ప్రింటెడ్ ఫ్రాక్ ధరించింది. ఆ డ్రెస్ లో రకుల్ రెడ్ కలర్ లాగే హాట్ గా స్పైసీగా కనపడు తోంది. అయితే, ఈ ఫోటోల్లో రకుల్ చాలా అందంగా కనపడుతున్నారు. ఆ మధ్య మరీ సన్నపడినా, ఇప్పుడు పాతరకుల్ చూసిన అనుభూతి కలుగుతోంది. స్వయంభు.. ఎవరీ సుందరి.. ఎంతందమైన శిల్పం? అందుకే, ఆమె అందం రెట్టింపు అయినట్లు అనిపిస్తోంది.ఈ ఫోటోల్లో తన ఎద అందాలు కనిపించేలా ఆమె ఫోటోలకు ఫోజులు ఇవ్వడం విశేషం.

ఫోటోలు చాలా హాట్ గా ఉన్నాయని, క్రేజీగా ఉన్నాయని , వావ్ అంటూ ఎక్కువ మంది కామెంట్స్ చేస్తుండటం విశేషం. కాగా, రకుల్ కెరటం సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆ తర్వాత వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ తో హిట్ కొట్టింది. ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసింది లేదు. తెలుగులో దాదాపు స్టార్ హీరోలు అందరితోనూ ఆడిపాడింది. స్టార్ హీరోలందరితోనూ ఆడిపడిన ఆమె ఆ తర్వాత బాలీవుడ్ కి షిఫ్ట్ అయిపోయింది.సైరా తరువాత.. మళ్ళీ ఇప్పుడిలా.. అక్కడ, ఆమెకు వెంట వెంటనే చాలా సినిమాల్లో ఆఫర్లు వచ్చాయి.
అవి కనుక హిట్ అయ్యి ఉండిఉంట, బాలీవుడ్ లో పాతుకుపోయేది. కానీ, ఆమె నటించిన ఏ సినిమా బాలీవుడ్ లో సక్సెస్ కాలేకపోయింది. దాదాపు ఐదు సినిమాల్లో నటించినా, అన్నీ ఫ్లాప్ టాక్ తెచ్చుకున్నాయి. దీంతో, గోడకు కొట్టిన బంతిలా మళ్లీ దక్షిణాదిన ఆఫర్ల కోసం ప్రయత్నాలు మొదల్నుపెట్టింది. తెలుగులో అయితే, ఎలాంటి ఆఫర్లు లేవు కానీ, తమిళం నుంచి ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది.

# స్వయంభు.. ఎవరీ సుందరి.. ఎంతందమైన శిల్పం?



ట్యాలెంటెడ్ హీరో నిఖిల్ ఇటీవలే తన కెరీర్ ల్యాండ్‌మార్క్ (20వ) సినిమా 'స్వయంభు' కోసం మార్షల్ ఆర్ట్స్ లో కఠోర శిక్షణ కోసం వియత్నాం వెళ్లాడు. ఈ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకుడు కాగా, ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌పై పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను భువన్ – శ్రీకర్ నిర్మించనున్నారు. నిఖిల్ లెజెండరీ యోధుడి పాత్రలో నటించేందుకు ఆయుధ పోరాటం, మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీలో శిక్షణ తీసుకున్నాడు. నమ్మశక్యం కాని వార్ సీక్వెన్సులతో అలరించే ఈ సినిమాలో అతడు కొన్ని అసాధారణ స్టంట్స్ లో కనిపించనున్నాడు. సైరా తరువాత.. మళ్ళీ ఇప్పుడిలా.. లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం.. ప్రతిభతో మెరిసిపోయే అందం, బ్యాక్ టు బ్యాక్ బ్లాక్‌బస్టర్స్‌తో దూసుకుపోతున్న సంయుక్త మీనన్ ఇందులో కథానాయికగా నటిస్తోందని తెలిసింది. ఈరోజు సంయుక్త పుట్టినరోజు సందర్భంగా ఆకర్షణీయమైన పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఒక పెద్ద కోట ముందు, భారీ ఆభరణాలతో కూడిన యువరాణి శిల్పంలా సంయుక్త రూపం ఆకట్టుకుంటోంది. అక్కడ ఉన్న అందమైన శిల్పం సంయుక్త చేతిపై ఒక పక్షి వాలి ఉంది. అది తన ప్రియుడి నుంచి ఎలాంటి కబురందించిందో సినిమాలోనే

చూడాలి. సారీ చెప్పిన ఏ.ఆర్.రెహమాన్.. అసలేమైంది? స్వయంభూ టాలీవుడ్ లో అత్యున్నత సాంకేతిక

ప్రమాణాలతో తెరకెక్కుతున్న భారీ చిత్రం. రవి బస్రూర్ సంగీతం అందించనుండగా, మనోజ్ పరమహంస సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎం ప్రభాహరన్ ప్రొడక్షన్ డిజైనర్ గా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి వాసుదేవ్ మునెప్పగారి డైలాగ్స్ అందించారు. ఫిజికల్ మేకోవర్‌లో ఉన్న నిఖిల్ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో లెజెండరీ యోధుడిగా అద్భుతంగా కనిపించాడు. కార్తికేయ 2 తో బ్లాక్ బస్టర్ అందుకున్న నిఖిల్ మాంచి జోష్ తో వరుస సినిమాల్లో నటిస్తున్న సంగతి తెలిసిందే.

# డార్క్ థీమ్‌పై శ్రుతిహాసన్‌కి ఎందుకంత మోజు?



వ్యక్తిగత జీవితంలోని అన్ని ఎమోషన్స్ ని ఫేస్ చేసి చివరికి కరెక్షన్ మోడ్ లో ఉంది శ్రుతిహాసన్. తొలుత విదేశీ ప్రియుడు మైఖేల్ తో ప్రేమలో భంగపాటు, అనంతరం డూడుల్ ఆర్టిస్టు శంతను హజారికాతో స్నేహం వగైరా వ్యవహారాలు తెలిసినవే. ప్రస్తుతం శంతను చెంతనే ఉంటే శ్రుతి అన్నిటినీ మరిచి ఎంతో హాయిని ఆస్వాధిస్తోంది. ఇక తమ మధ్య అభిరుచులు కలిసాయి గనుకే ఈ స్నేహం ఇలా ఎప్పటికీ అనంతంగా కొనసాగుతుందంటూ శ్రుతి ఇంతకుముందే ధృవీకరించింది. ఇక శ్రుతిహాసన్ వ్యక్తిగత ఫ్యాషన్ ఎంపికల్లో డార్క్ థీమ్ కి ఎప్పుడూ శంతను కూడా సపోర్ట్ గానే ఉన్నాడు. ఎంపిక చేసుకునే దుస్తులు, మేకప్, నెయిల్ పాలిష్ ఇంకా ఏదైనా అది పూర్తిగా డార్క్ టోన్ తో ఆశ్చర్యపరిచేవే. షర్ట్ బటన్ తీసేసి.. ఓర చూపులతో తెలుగమ్మాయి తన ఎంపికలు తన మనసును ఆవిష్కరిస్తున్నాయి. శ్రుతి ఇప్పుడు కూడా మరోసారి డార్క్ థీమ్ తో ఆశ్చర్యపరిచింది. డార్క్ బ్లాక్ ఇన్నర్.. దానిపై డార్క్ కలర్ మెస్సీ డిజైనర్ కోట్ శ్రుతి లుక్ ని హాట్ గా మార్చేశాయనడంలో సందేహం లేదు. ఇక చేతి వేళ్లకు నెయిల్ పాలిష్ మొదలు చేతికి గాజులు, చెవులకు లోలాకులు, వేలికి ఉంగరాలు ఇలా ప్రతిదీ బ్లాక్ థీమ్ తో ఎంతో డిఫరెంట్ గా కనిపించాయి. ప్రస్తుతం ఈ డిఫరెంట్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. శ్రుతి హాసన్ తదుపరి ఇండియాస్ బిగ్గెస్ట్ పాన్ ఇండియా మూవీ సలార్ లో కనిపించనుంది. ప్రభాస్ సరసన శ్రుతి తొలిసారి కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రానికి కేజీఎఫ్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నారు. హొంబలే ఫిలింస్ దాదాపు 400 కోట్ల బడ్జెట్ తో రూపొందిస్తోందని కథనాలు వచ్చాయి.